
వేదాంగాలు

# ఆంధ్ర వ్యాస రచనా భాషాంతరీకరణ మార్గ దర్శిని



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో భాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో భాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org    Mobile App: Free Gurukul    email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul    Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఆంధ్రవ్యాసరచనాభాషాంతరీకరణ
# మార్గధర్శిని.

# A GUIDE TO TELUGU COMPOSITION & TRANSLATION.


గ్రంథకర్త:

ఉభయభాషాప్రవీణ

వారణాసి రామబ్రహ్మం, M. A.



పబ్లిషర్సు:-

**వేంకట్రామ అండ్ కో**

హెడ్డాఫీసు, ఏలూరు.

గుంటూరు

ప్రభాకర ముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1937

[వెల 0-6-0

# విషయసూచిక


I విషయప్రవేశ ప్రకరణము.

II దోషనిరాకరణ ప్రకరణము.

III రచనాప్రకరణము.

IV భాషాంతరీకరణము.

V అభ్యాసములకుఁ బ్రత్యుత్తరములు.



1517

H.214

66


గ్రంథములు వలయువారు

ఈ క్రిందిచిరునామాకు వ్రాయవలయును


వారణాసి రామబ్రహ్మం, M. A.,

రాయప్రోలువారి యిల్లు,

అరండల్ పేట, గుంటూరు

శ్రీః

1517

# I

# విషయప్రవేశ ప్రకరణము.

494.8/35
RAM

శ్రీ సచ్చిదానంద స్వరూపుం డగు భగవంతుఁడు నిర్మించిన యెనుబదినాలుగువేల జీవరాసులలో మానవజీవరాసి సర్వోత్కృష్టమైనది. కావుననే మానవజన్మ దుర్లభమనియు, నది లభించిన దానిని సార్థకమొనరించుకొనవలెననియుఁ బెద్దలు వక్కాణింతురు. దీనింబట్టి మానవజన్మమును సార్థకముగావించుకొనుటెట్లను ప్రశ్న యుదయించును.

జన్మమును సార్థకముగావించుకొనుటకుఁ బలుమార్గములు గలవు. అందు సర్వోత్కృష్టమైనది మోక్షమార్గాన్వేషణము. మానవుని యారంభములన్నియు దానికి నుపబలకరములుగను నంగములుగను నుండవలెను. మోక్షమార్గదృష్టిని విడువక నరుఁడు భగవంతుఁడు తన కనుగ్రహించిన వరములను సద్వినియోగము గావించుకొని లౌకికోన్నతి నందవలెను. సర్వభూతహితరతుఁడగు నా దయామయుఁ డితర జీవరాసులకంటె నధికముగా మానవునికిఁ బ్రసాదించిన వరము వాగ్వరము. వాగ్వరమునొందని జీవరాసులన్నియు మానవునికి వశంగతము లై యున్నవి. మనుష్యులలోఁ గొందఱు వాగ్వరము నొందక మూఁగవారగుటచే దుర్భరజీవితమును గడుపుచున్నారనియు, వాక్కే ప్రాణమనియు నదియే దైవమనియు నదియే

యుపాస్యమనియు ఋషులు చెప్పియున్నారు. ఈవాగ్వరము నందు న్యూనాధికతలనుబట్టి మనుష్యులలోఁ దరతమభేదము లుదయించుచున్నవి. వాగ్దేవతను వశముగావించుకొని లోకమునఁ బ్రతిష్ఠను గడించువారు పెక్కుఱున్నారని మనమెఱుఁగుదుము. వాక్కులను జక్కగ నుపయోగింపఁ జాలనివారు దోషసంకలిత మైన భాషనువాడుచుఁ దత్కారణమున సభ్యలోకమున వన్నెకెక్కఁజాలరు. కావున భాషాదోషములను దొలఁగించు కొనుటకుఁ బ్రయత్నించుట మనకుఁ బ్రధానకర్తవ్యము.

భాష వాగ్రూపముననురచనారూపమునను బ్రచా రము నొందుచుండును. ఏభాషయైనను మొదట వాగ్రూపముననే నిలిచియుండి క్రమముగ దానివ్యాపన ప్రయోజనములనుబట్టి లేఖనరూపములోనికి దిగును. ప్రపంచములోని నాగరకజాతు లన్నింటికిని నీ ద్వివిధరూపములుగల భాషలున్నవి. శబ్దవిదులు కాఁదలఁచిన వారెల్లరును నీ ద్వివిధరూపభాషలను సంస్క రించుకొని వాడుకొనుచుందురు. కాలభేదమునుబట్టి లోకమునఁ గొన్నిభాషలు ప్రచారశూన్యములై మృతభాష లనఁబడు చున్నవి. ప్రస్తుతమువాడుకలోనున్నభాషలు జీవద్భాషలనఁబడు చున్నవి. జీవద్భాష లెల్లపుడును పరిణామమును జెందుచుండును. కావున జీవద్భాషలకుఁగల్పింపఁబడిన నియమములు గొంత కాలముమాత్రమే యుపయోగించును. జీవభాషలు మార్పు చెందకుండునట్లు వానిని నియమశృంఖలానిబద్ధములుగాఁ జేయుట వానిని మృతప్రాయములుగా నొనరించుటయేయగును. అట్లని నియమములనెల్ల దొలఁగించి భాషాదేవిని స్వైరిణిగా

నొనరింపనురాదు. ఇట్టి సందిగ్ధావస్థమూలమున జీవభాషలకు నియమప్రమాణములు లభింపక పండితులెల్లపుడును వాదులాడుచున్నారు. లోకస్వభావమును బట్టి జనులలో సంస్కారవాదులును సంస్కారనిరోధవాదులును నను రెండుకక్ష్య లేర్పడుచున్నవి. దీనినిబట్టియే మన యాంధ్రభాషయందును గ్రాంథిక భాషావాదులును వ్యావహారికభాషావాదులును నను రెండు తెగలవా రనవరతమును వాదోపవాదములు గావించుచున్నారు. ఈ చిన్నిపొత్తమున గ్రాంథికభాషాస్వరూపము మాత్రమే కొంతవరకుఁ జర్చింపఁబడును.

మానవులకు రెండువిధములగు శబ్దజాలము స్వాధీనమందుండును. ఇతరులు మాటలాడుచున్నపుడును, జదువుచున్నపుడును, నర్థస్ఫురణమును గలిగించుచు మనకు బోధపడు శబ్దజాల మొకటి. మనము మాటలాడునపుడుగాని, రచియించునపుడుగాని స్మృతిపథమున వ్యక్తమగుచుండు పదజాలము వేఱొకటి. మొదటిదానిని బోధ్యపదజాలమనియు (passive vocabulary) రెండవదానిని ప్రయోజ్యపదజాలమనియు (active vocabulary) మనము వాడుకొందము. సామాన్యముగ నెట్టివానికైనను బోధ్యపదజాలమున్నంత విపులముగ ప్రయోజ్యపదజాల ముండఁజాలదు. సామాన్యమానవులకుఁ బదివేల పదములుగల బోధ్యపదజాలమును, రెండువేలపదములుగల ప్రయోజ్యపదజాలమును స్వాధీనమందుండును. ఈరెండు విధములగు పదజాలములను గ్రమసంబంధ సామ్యమున వృద్ధిచేసికొనుటయే పండితుల పరిశ్రమయగును. ఒకనికి బోధ్య

ప్రయోజ్యపదజాలము లెంతవిపులములై సన్నిహితసంబంధము గలిగియుండునో యంత గొప్పపండితుఁడుగ నాతఁడెన్నఁబడును. కావున మనమును మన పదజాలమును బెంపొందించుకొని సభ్యతను గాంచుదుము గాక.

అంగసౌష్ఠవమును మనోజ్ఞరూపమును నున్నను నొక బొల్లిమచ్చచే నా సౌందర్యమంతయు నిరర్థకమగునుగదా. అట్లే మన శబ్దజాల మెంతవిపులముగనున్నను నది దోష గ్రస్తమైయున్నచో నడవినిగాచిన వెన్నెలయగును. పలువురు విద్యార్థులును, గొందఱు రచయితలును దమ భాషయందు దొర్లుచుండు పద, సంధి, సమాసాదిదోషములను గుర్తింపఁ జాలక విఫలులగుచున్నారు. విశేషప్రయత్న మక్కఱలేకయే యీచిన్నిపొత్తము సహాయమునఁ దమ శబ్దజాలమందలి నెఱసుల నేఱివైచి భాషను రమ్యముగ నొనరించుకొనుట కెల్లరకును నీపొత్తము తోడ్పడునని మా యాశయము. దీర్ఘములగు వ్యాసములను రచింపఁగలిగియుఁ బద, సంధి, సమాసాదిదోషముల మూలమున గుణములను గోల్పోయి పరీక్షల యందు విఫలులు గాకుండునట్లు విద్యార్థులీపొత్తము నుపయోగించుకొందురుగాక.

సామాన్యభాషాదోషములను నివారించుటయే మా యాశయము గానఁ దదనుగుణమగు వ్యాకరణాంశములు మాత్రమే యిందుఁ బొందుపఱుపఁబడి యుండును. మిగిలిన వ్యాకరణవిషయముల కొఱకితర వ్యాకరణగ్రంథములను జదువ వలెను.

# II

# దోషనిరాకరణ ప్రకరణము.

## ప ద దో ష ము లు.

చాలమంది వర్గయుక్కుల (ఒత్తుగల యక్షరముల) యొత్తులనువిడిచియు నొత్తులు లేని వర్ణములకు నొత్తులు చేర్చియు దుష్టరూపములను వాడుచుందురు. ఈవిషయమున దోషములురాకుండుట కీక్రింది క్రమరూపములను గమనింపుఁడు.

| | |
|---|---|
| వ్యాఘ్రము | శీఘ్రము |
| విద్యాగంధము | పాఠము |
| భక్షించుట | భ్రష్టుఁడు |
| భాగ్యము | దుఃఖము |
| భేదము | పరిథము |
| సమర్థుఁడు | నిర్బంధము |
| శ్రేష్ఠము | సంబంధించు |
| ప్రధానము | శపథము |
| గార్హస్థ్యము | అవలంబించు |
| ధిక్కరించు | గాఢము |

శత్రుఘ్నుఁడు
యుధిష్ఠిరుఁడు
నిశ్శబ్దముగా
ఉచ్ఛ్వాసము
బాధ
బోధ
కథ

ఉచ్చారణ
విద్యుచ్ఛక్తి
శ్లాఘము
పాఠశాల
మధ్యాహ్నము
స్తంభము
సంఘము

పై పట్టికలోని తగిన పదములను గ్రహించి యవసరమైనచో వానికి స్వల్పమైన మార్పులుచేసి యీ క్రిందివాక్యములలోఁ బదములులోపించిన స్థలములలో వానినమర్పుఁడు.

## 1-వ అభ్యాసము.

1. ధర్మమార్గమును . . . . . వాని నైహికపారలౌకికసౌఖ్యము లొనగూడును.

2. ఉత్తమాధములకుఁగల ... వారిచర్యలనుబట్టి కనుగొందుము.

3. . . . . . . లేనివాఁడు ద్విపాద పశువనఁబడును.

4. జ్ఞానవయోవృద్ధులను . . . . రాదు.

5. . . . . గావించి తిరిగిపోరాదు.

6. . . . . కు నసాధ్యము లెవ్వి ?

7. సర్వాశ్రమములకును నాధారము . . . .

8 . . . . కార్యములను జేయింపఁజాలము.

9 ఆరోగ్య . . . ను మించినదిలేదు.

10 సత్యమైన ప్రవర్తనగలవారెల్లరవలనను . . . . నొందుదురు.

థ, ధ లకు గల భేదమును గుర్తింపవలెను.

ఈ క్రిందిపదములు 'థ' గలవి. వీనిని బాగుగ జ్ఞాపకము నందుంచుకొనుఁడు. స్థానము, స్థిరము, వ్యవస్థ, అవస్థ, తథ్యము తీర్థము, స్థూలము, అశ్వత్థము, ఉత్థానము, కథ, గాథ, ప్రథమము, చతుర్థము, మథించు, తిథి, పథము, అతిథి, దేశస్థులు, గ్రంథము, యథార్థము, శపథము, విద్యార్థి.

శ. స. వర్ణములను తాఱుమాఱుగా నుపయోగించి పెక్కురు తప్పులను వ్రాయుచున్నారు. ఈవర్ణములుగల పదములను క్రమమైన యుచ్చారణతో నభ్యసించినచో నా యుచ్చారణసామర్థ్యమున రచనయందు దోషములు గలుగవు.

అభ్యసించు, నివసించు, ప్రవేశించు, మొదలగు క్రియాపదములలో శ. స. వర్ణములవిషయమున సందేహము గలిగినచో నా పదములయొక్క నామవాచకరూపములగు అభ్యాసము, నివాసము, ప్రవేశములను దలఁచుకొని యాపదములలో నేయక్షరమున్న నా యక్షరమునే క్రియారూపమున వాడవలెను. ప్రశంసించు, విశ్వసించు, ఉద్దేశించు, మొదలైన రూపములను గుర్తింపుఁడు.

ఈక్రిందిపదములను బాగుగఁ బరికింపుఁడు.

| | |
|---|---|
| ఆస్వాదించుట | శిశువు |
| సెలవు | నిశ్చయించు |
| పరశురాముఁడు | ఆలస్యము |
| శూద్రుఁడు | సంశయము |
| సులభము | శిరస్సు |
| సువర్ణము | శీతలము |
| శృంగారము | సీతాదేవి |
| రహస్యము | శాసనము |
| శబ్దము | స్మృతి |
| శుశ్రూష | రశ్మి |
| శిష్యుఁడు | శ్మశ్రువు |
| శ్మశానము | శ్వశురుఁడు |
| శాశ్వతము | శునకము |
| శ్రుతి | అసక్తి |

పై పట్టికలోనుండి తగిన పదములను గ్రహించి వానిని స్వల్పముగ మార్చి క్రిందివాక్యములను సంపూర్ణముచేయుఁడు.

## 2-వ అభ్యాసము.

1 రసమును . . . . గలిగినవారే రసికులు.

2 . . . . రుద్రభూమి యనియుఁ బితృవనమనియుఁ బిలువఁబడును.

3 చక్కనిభాషను వ్రాయఁదలఁచినవారు . . . అ రూపములను బాగుగ నెఱిఁగి యుండవలెను.

4 . . . . చే నమృతమువంటిది విషమువంటిదగును.

5 గురు . . . చే శిష్యుఁడు తరించునని పూర్వులు చెప్పిరి.

6 క్షణికానందము నపేక్షింపక . . . సౌఖ్యము కొఱకు యత్నింపవలెను.

7 నవరసములలో . . . . రమ్యమైనది.

8 . . లనగా వేదములు . . లనగా ధర్మశాస్త్రములు.

9 దేహమునకంతకును . . . ప్రధానము.

10 రాజ . . . . ను ధిక్కరించుట సులభసాధ్యము కాదు.

వర్ణక్రమదోషములు రాకుండ నట్లీక్రింది పదములను బలుమఱు చూచుచు నేత్రపరిచయము గావించుకొనుఁడు. విద్యార్థు లీ పదములను వ్రాయుటలో విచిత్రమైన తప్పులను జేయుచున్నారు. ఆదుష్టరూపముల నిటవ్రాయఁదలఁచుకొనలేదు.

| | |
|---|---|
| యజ్ఞము | మోసము |
| జ్ఞానము | ఆశ్చర్యము |
| చికిత్స | సహస్రబాహుఁడు |
| పతివ్రత | ఆజ్ఞ |

| | |
|---|---|
| ముసలితసము | దృష్టి |
| సృష్టి | షష్ఠి (=ఆరవ తిథి) |
| క్రూరుఁడు | షష్టి (=ఆరువది) |
| కష్టము | కృత్యము |
| నిష్ఠ | అర్జునుఁడు |
| వర్ణము | తృప్తి |
| గృహము | వెంద్రుక |
| సన్న్యాసి | స్తుతించు |
| తీక్ష్ణము | ప్రతిజ్ఞ |
| వసిష్ఠుఁడు | బ్రాహ్మణుఁడు |
| దారిద్ర్యము | బృహస్పతి |
| ప్రాతఃకాలము | జ్యోతిషుకుఁడు |
| బ్రిహ్మ | దార్ఢ్యము |

పై పట్టికలోని పదములమూలమునఁ గ్రిందివాక్యములను సంపూర్ణము చేయుఁడు.

## 3-వ అభ్యాసము.

1 . . . నందు పశువును బలియిత్తురు.

2 ఔషధమునకుఁ దోడుగ సరియైన . . . యుండవలెను.

3 ఇక్ష్వాకులపురోహితుఁడు . . . .

4 తానుగావించిన . . . ను నెరవేర్చుటకు ధీరుఁడు ప్రాణమునైన నర్పించును.

5 . . . . కంటెఁ గష్టము లేదు.

6 బ్రహ్మ . . కర్త.

7 . . . లకు లౌకికవిషయములం దాసక్తి యుండ రాదు.

8 మహాత్ములకు లోకులే . . పూర్త్యుత్సవములు చేయుదురు.

9 . . . . లు దమ భర్తలకును సద్గతిని సమకూర్తురు

10 . . . . . నసే శయ్యనుండి లేచి దేవుని . . . వలెను.

11 తల్లిదండ్రులను సేవించుట పుత్త్రులకు బ్రధాన . . .

ఈక్రింది పట్టికలోని దుష్టరూపములను విస్మరించి క్రమరూపములను బాగుగఁ బరికింపుఁడు.

| తప్పు. | ఒప్పు |
|---|---|
| దృష్టాంతరము | దృష్టాంతము |
| మహాత్యము | మాహాత్మ్యము |
| కోర్కెలు | కోర్కులు |
| జాగ్రత | జాగ్రత్త |
| ఫలహారము | ఫలాహారము |
| తక్షణము | తత్క్షణము (అక్షణము) |

| తప్పు | ఒప్పు |
| --- | --- |
| అతను | అతఁడు |
| ఆధిక్యత | ఆధిక్యము |
| పుస్తుకము | పుస్తకము |
| కొంచము | కొంచెము |
| శృతులు | శ్రుతులు |
| స్వంతము | సొంతము |
| అయిష్టము | అనిష్టము |
| పదకొండు | పదునొకండు |
| పద్నాలుగు | పదునాలుగు |
| ... ... | పదునేను, పదునెనిమిది |
| ... ... | పందొమ్మిది, ఇరువది |
| ... ... | ముప్పది, నలువది |
| కూర్చొని | కూర్చుండి |
| కుమార్తె | కొమార్తె |
| దగ్గిర | దగ్గఱ |
| సాయంత్రము | సాయంతనము |
| వ్రయము | వ్యయము |
| పిలచి | పిలిచి |
| విడచి | విడిచి |
| పూర్వికులు | పూర్వులు |
| సౌంజ్ఞ | సంజ్ఞ |
| కద్దు | కలదు |

| తప్పు | ఒప్పు |
|---|---|
| పాటకుఁడు | గాయకుఁడు |
| ఇవ్వవలెను | ఇయ్యవలెను |
| తోటివారు | తోడివారు |
| కంసాలి | కమసాలి |
| అగుపడు | అగపడు |
| బాగా | బాగుగ |
| రాయభారము | రాయబారము |

'ఋ' కారమునకు 'రు' వర్ణము వాడరాదు. ఈ క్రింది పదములను గుర్తింపుఁడు.

| | |
|---|---|
| ఋషి | ఋణము |
| ఋతువు | ఋజుత్వము |

తెలుఁగుపదములకు మొదట యు, ణ, ళ, వు, వూ, వొ, వో, వర్ణము లుండరాదు. యత్నము, యజ్ఞము మొదలైన సంస్కృతపదముల మొదట నీవర్ణము లుండవచ్చును. ఈ క్రిందివానిలోఁ దప్పులను గమనింపుఁడు.

| తప్పు | ఒప్పు |
|---|---|
| వూరక | ఊరక |
| వుపాయము | ఉపాయము |
| వద్ద | ఒద్ద |
| వుత్తరము | ఉత్తరము |

| తప్పు | ఒప్పు |
|---|---|
| యేనుఁగు | ఏనుఁగు |
| యెవఁడు | ఎవఁడు |
| యెందుకు | ఎందులకు |
| యడల | ఎడల |
| వొకఁడు-వొకటి | ఒకఁడు, ఒకటి |
| వోపిక | ఓపిక |
| వగరు | ఒగరు |
| వుద్దేశము | ఉద్దేశము |

హల్లు ఆదియందుగల పదములను, అజాదిపదములుగా వాడుట దోషము. కావున 'అతఁడొచ్చెను' అనుట తప్పు. 'అతఁడు వచ్చెను' అనియే వ్రాయవలెను. పదాంతమున 'ము' వర్ణము నుంచవలెనుగాని బిందువు నుంచరాదు. కావున 'వనం' అనరాదు. 'వనము' అని వ్రాయవలెను. కొందఱు వాక్యారంభమున, 'గడచిన, గనుక, గావున, గాని' అను రూపములతో నా పదములను వాడుదురు. అది తప్పు. కడచిన, కనుక, కావున, కాని, యనియే వ్రాయవలెను. ఈపదములు ద్రుతముతరువాతఁగాని ప్రథమావిభక్తి తరువాతఁగాని వచ్చినచో వాని మొదటి వర్ణముగు 'క' 'గ' గా మాఱవచ్చును.

శకటరేఫము తెలుఁగుననే గాని సంస్కృతమున లేదు. కనుక సంస్కృతపదములలో 'ఱ' ను జేర్చరాదు. రేఫముక్రింద రేఫముగల తెలుఁగుపదములలో శకటరేఫమునే వాడవలెను. గుఱ్ఱము, గొఱ్ఱె, బఱ్ఱె, అఱ్ఱు మొదలైన క్రమరూపములను గమనింపుఁడు.

వేఱొక హల్లుతోఁగూడినది శకటరేఫముగాదు. గుఱుతు - గుర్తు కూఱుచు - కూర్చు. శకటరేఫసాధురేఫముల మూలమున నర్థభేదము గలుగుచుండును గావున సహజముగా శకటరేఫముగల పదములను బలుమఱుఁ జూచుచు నేత్రపరిచయము గావించుకొనుట మేలు.

| | |
|---|---|
| ఎఱుక | ఇఱికికొను |
| అఱచు | క్రిక్కిఱియు |
| ఏఱు (నది) | ఎఱకలు |
| ఎఱుకు | ఎఱుఁగు |
| ఒఱ | కఱపు |
| కొఱఁత | కొఱవి |
| కఱకంఠుఁడు | కోఱలు |
| కుఱుచ | కాఱడవి |
| గుఱించి | గుఱుపెట్టు |
| చెఱుచు | చెఱ |
| చెఱకు | చిఱునగవు |
| చెఱిసగము | జాఱుట |
| తెఱుముట | తఱచు |
| తెఱఁగు | తెఱచు |
| అందఱు | ఇందఱు |
| ఇద్దఱు | ఎందఱు |
| కొందఱు | పెద్దఱికము |
| ఆఱు (6) | తఱి |

| | |
|---|---|
| దగ్గఱ | ఉఱుమాడు |
| నీఱు (బూడిద) | నూఱు (100) |
| నెఱవాది | నూఱుట |
| పఱచుట (వేగముగాఁబోవుట) | నిఱుపేద |
| పిఱికితనము | పిఱుసనుట |
| పిఱుఁదన | పఱిమార్చు |
| బిఱుసులు | చూఱపఱు |
| పాఱుఁడు (విప్రుఁడు) | తెగఁబాఱుట |
| మఱచు | పెంపఱు |
| మెఱయు | మఱియు |
| ఉఱుములు | మిఱుమిట్లు |
| మెఱుఁగు | మఱఁది |
| పలుమఱు | ఱేఁడు |
| ముమ్మాఱు | వేమాఱు |
| పెక్కుమాఱులు | మఱునాఁడు |
| మైమఱపు | విఱుచు |
| తొఱఁగు | వేఱొక |
| ఱంపము | వఱడు |
| నఱుకు | మీఱుట |
| పెఱుఁగు (వృద్ధిపొందు) | కొఱకు |

రేఫ ఱకారములవిషయమున సరియైన సిద్ధాంతము చేయుటకు వీలుకాదు. వీనివలన నర్థభేదమేకాని యుచ్చారణ

భేదమంతగఁ గలుగదు గాన, నీభేదమునువీడి రేఫమునే సర్వత్ర వాడుట మంచిదని కొందఱు వాదించుచున్నారు.

వ్యాసములయందు గ్రామ్యపదముల నుపయోగింప రాదు. కావున విద్యార్థు లీ క్రింది పదములను మఱియు నిట్టి యితర గ్రామ్యపదములను వ్యాసములలో వాడకుందురుగాక.

అతను, ఇతను, వాటిని, వీటిని, పొయ్యేటి, చేసేటి, అతడిని, వాడ్ని, వస్తూవుంటూ, చేస్తూ, చేస్తే, చేసే, కూడా, చాలా, మఱేన్ని, అంతా మొదలైనవి గ్రామ్యములు

## సంధిదోషములు.

సంధిసూత్రములను బాగుగ గమనింపక పోవుటచేఁ బలువురు విపరీతమైన తప్పులను వ్రాయుచు భాషను గలుషితము గావించుచున్నారు. ఒకవేళ సంధిసూత్రములు తెలియనిచో సంధి కలుపక విసంధిగా విడుచుట యంత దోషముకాదు. కాని దుస్సంధివలన భాష చెడిపోవును. కావున విశేషసూత్రముల మాట యెటున్నను సామాన్యమైన యచ్సంధిసూత్రములను, యడాగమమును ('య' క్రొత్తగా వచ్చిచేరుట) ప్రథమప్రకృతికము మీఁదను గళమీఁదను నచ్చులును హల్లులును జేరినప్పుడు కలుగు మార్పులను, దప్పక తెలిసికొనవలెను. 'న' యెక్కడవచ్చునో 'య' యెక్కడవచ్చునో తెలిసికొనుట యత్యావసరము.

దీర్ఘాచ్చులకు సంధిలేదు. సంధిలేనిచోట యడాగమమగును. ఋ. ౠ, వర్ణములు తెలుఁగు వర్ణములుకావు. కావున

వానికిఁ దెలుఁగు సంధిసూత్రములు వర్తింపవు. అ. ఇ. ఉ. లు హ్రస్వములు. అ. ఇ. ఉ. ఋ. ఌ:- వీనిని వదలి మిగిలిన యచ్చులను దీర్ఘాచ్చులుగాఁ బరిగణించుకొని వాని కచ్చుపరమైనచో యడాగమము చేయుచుండవలెను. ద్రుతప్రకృతికములైన పదములకు యడాగమము చెల్లదు.

## 4-వ అభ్యాసము.

ఈ క్రిందివానిని గలుపుఁడు.

1 నీవా + ఇట్లాంటివి ?

2 అతఁడు వెంటనే + అరిగెను.

3 మీా + ఊరు.

4 నా + ఆరోగ్యము బాగుగలేదు.

5 ఎట్టెట్టూ + అని.

6 నీవె + ఇట్లనినచో నితరు లేమందురు.

7 ఏ + ఎండ కాగోడుగు పట్టవలెను.

8 ఎందే + ఇక్కట్టులు (ఎక్కడ నేకష్టములు) ప్రాప్తించునో + ఎవ్వరెఱుఁగుదురు ?

9 ఆరోగ్యవంతుఁడై + ఊరినుండి వెడలెను.

10 ఈపని నెరవేర్పు టెటులో + అను సందేహముతీరదు.

11 నీవెవఁడవో + ఎఱుఁగను.

12 ఎప్పుడో + ఒకప్పుడు.

13 ఏ + ఏదేశములక వసించిరి.

## 5-వ అభ్యాసము.

ఈక్రిందివానిలోని తప్పులను దిద్దుఁడు

1 మీాపూ రేది
2 నీవద్దనున్న ధనమిమ్ము.
3 ఆప్రుత్తరము నేను జపువలేను.
4 ఇతఁడేనా నని యడిగితిని.
5 అతఁడో నితఁడో నెవఁడుధర్మాత్ముఁడో తెలియకున్నది.

ఉకారసంధి (హ్రస్వ ఉకారమునకుమాత్రమే)

మొదటిపదము చివరనున్న ఉకారమునకు రెండవ పదము మొదటనున్న యచ్చువచ్చిచేరినచో నచ్చుట సంధి తప్పక చేయవలెను. అట్టిచోట్ల యకారమును జేర్పరాదు.

## 6-వ అభ్యాసము.

ఈక్రిందివానిలో సంధులుచేయుఁడు.

1 ఇట్లు + అగుట నే నెఱుఁగఁజాలనైతిని.
2 అతఁడు + ఏగెను.
3 నీవు + ఎందు + ఏగితివి.
4 వృక్షము + అంతయు.
5 ఎప్పుడు + ఏదిప్రాప్తించినను సహింపవలెను.
6 అల్పులు + అధికులను దిరస్కరింపరాదు.
7 దేవుఁడు + ఉండని స్థలములేదు.
8 పెద్దలనిర్ణయమును + అనుసరింపవలెను.

## 7-వ అభ్యాసము.

ఈక్రిందివానిలోని తప్పులను సవరింపుఁడు

1 మీదేశము యేది

2 నీవు యేమంటివి

3 వానితో యిట్లంటిని ('వానితోఁ' ద్రుతప్రకృతికము)

4 పాపము యీతని కాపద తటస్థించినది

5 ఎందఱు యేమన్నను జెల్లదు

6 తగవు యెఱుఁగనివానిని దీర్పునకుఁ బిలువరాదు

ఇకారసంధి (హ్రస్వ ఇకారమునకుమాత్రమే)

మధ్యమ పురుషక్రియల ఇకారమునకు సంధి తప్పక కలుగును. వచ్చితివని, చేసితివని, పలికితి విప్పుడే.

ప్రథమోత్తమ పురుషముల ఇకారమునకు నచ్చు పరమగునపుడు సంధి వైకల్పికము. కాని సంధియైనరూపమే రమ్యముగా నుండును. కావునఁ గలుపుటయే మంచిది.

## 8-వ అభ్యాసము.

ఈక్రిందివానిలో సంధులు చేయుఁడు.

1 వారు వచ్చిరి + అని తలంచితిని.

2 విద్యార్థులు పాఠములు చదివిరి + ఆ ?

3 ప్రజలు రాజాజ్ఞను మీరిరి + ఏమి ?

4 మేము వచ్చితిమి + ఇప్పుడే.

5 మన మట్లుతలంచితిమి + అని.

6 చేసితిమి + ఎద్దిచేయనగున్.

ఏమి, మఱి, షష్ఠీవిభక్తి ప్రత్యయమగుకిన్, అది, ఇది, అవి, ఇవి, ఏది. ఏవి, అనువాని చివరనున్న ఇకారమునకు నచ్చు చేరినచో సంధివైకల్పికముగా నగును.

## 9-వ అభ్యాసము.

ఈ క్రిందివానిలో సంధులను జేయుఁడు.

| | |
|---|---|
| 1 ఏమి + అంటివి. | 5 ఇవి + ఎట్టివి. |
| 2 మఱి + ఏమి. | 6 ఏది + ఐనను |
| 3 వానికిన్ + ఇట్లనియె. | 7 ఏవి + ఇచ్చినను |
| 4 అది + ఎంతపని. | |

పైవిగాక మిగిలిన పదాంతమగు ఇకారమునకును, ఇకారము చివరగల యసమాపకక్రియలకును (క్త్వార్థక ఇకారమునకు) నచ్చు చేరినచో సంధిచేయరాదు. యడాగమము తప్పదు.

## 10-వ అభ్యాసము.

ఈ క్రిందివాని నవసరమైన మార్పులు చేసి కలుపుఁడు.

1 ఇది + ఎవరి + ఇల్లు

2 చాల మంచి + ఇల్లు

3 భూమి + అంతయుఁ దిరిగినను

4 నోటి + ఊట

5 అరఁటి + ఆకు

6 వాని + అనురాగము

7 అగ్ని + ఆరుటకు జలమవసరము

8 కత్తి+ఇటునటుఁ ద్రిప్పుచున్నాఁడు
9 అభిరుచి+ఎట్లున్న నట్లు చేయవలెను.
10 అమరావతి+ఆంధ్రుల రాజధాని
11 దరిద్రునికిఁ+ఆఁకలి+ఎక్కువ
12 చేయి+అందించుట
13 మాయునికి+ఎక్కడ
14 కవ్వడి+ఇరుచేతుల బాణములు వేయును
15 ఎత్తి+ఎత్తికాళ్ళు వేయువాఁడు
16 చేసి+ఇచ్చెను
17 ఉండి+ఉండి మాట్లాడును
18 అడిగి+అడిగి పనిచేయించుకొనును

ఇకారమునకు సాధారణముగ సంధిలేకున్నను మామిడాకు, అరఁటాకు, కోమటిల్లు, మొదలైన రూపములు రమ్యముగనే కాన్పించును.

## 11-వ అభ్యాసము.

ఈక్రిందివానిలోని తప్పులను సవరింపుఁడు.

1 అడిగిచ్చెను.
2 ఆమె అన్నము నాకు వండిచ్చెను.
3 వానికి వెఱ చిట్లంటెని.
4 ఆదేవిట్లని పలికెను.
5 చలికి యోర్చుకొనుట కష్టము.
6 బాలురు చలిదన్నము తిందురు.

7 జాతెటేఁగి గౌరవింపవలెను.

8 తెలివెంతయున్నను సాహసములేనిది వ్యర్థము.

అకారసంధి (హ్రస్వమగు అకారమునకుమాత్రమే)

అకారముచివరఁగల పదముల కచ్చువచ్చిచేరినచో సంధి బహుళముగానగును.

బహుళమనఁగా (1) సంధి తప్పకవచ్చుట. (2) సంధి రాకుండుట. (3) సంధివచ్చి యొకరూపమును రాక యొకరూపమును నుండుట. (4) ఈమూర్పు లితరమైనచోట్లఁగూడ వచ్చుట.

నామముల చివరనున్న అకారమునకు అన్న, అప్ప, అయ్య, అమ్మ, మొదలైనవి చేరినపుడును,అకారముచివరఁగల పదములకు 'ఆకు' చేరినపుడును, బదములుగాని 'ఎడు, అంత, ఏసి' మొదలైనవి చేరినపుడును, శబ్దపల్లవములగు 'రాకుండ, చేయకుండ, సమర్థాడు' మొదలైన చోట్లను సంధి తప్పక యగును.

## 12-వ అభ్యాసము.

ఈక్రిందివానిలో సంధులు చేయుఁడు.

| | |
|---|---|
| 1 సీత+అమ్మ | 6 బీర+ఆకు |
| 2 రామ+అయ్య | 7 కుండ+అంత |
| 3 రామ+అప్ప | 8 కడవ+ఎడు |
| 4 సోమ+అన్న | 9 బార+ఎడు |
| 5 చింత+ఆకు | 10 చేర+ఎడు |

11 ఎంత+ఏసి
12 తామర+ఆకు
13 కొండ+అంత

కొన్నిచోట్ల అత్తునకు సంధి వైకల్పికము. వ్యతిరేక క్త్వార్థకముమీఁదఁగూడ సంధివైకల్పికము. వ్యతిరేకక్త్వార్థకములలోఁ గొన్నిచోట్ల సంధి కలుగదు.

ఈక్రిందివానిలో సంధిమార్పులను గమనింపుఁడు.

మేన+అల్లుఁడు=మేనల్లుఁడు, మేనయల్లుఁడు.
పుట్టిన+ఇల్లు=పుట్టినిల్లు, పుట్టినయిల్లు
చేయక+ఉండెను=చేయకుండెను, చేయకయుండెను.
గృహముల+అందు=గృహములందు, గృహములయందు.
చేతుల+అందు=చేతులందు, చేతులయందు.

పైవిగాక మిగిలిన స్థలములలో నత్తున కచ్చు పరమైనపుడు సంధి చేయరాదు. వ్యతిరేకక్త్వార్థకమగు అకారమునకుఁ గొన్నిచోట్ల వైకల్పికముగా సంధి కలియుటయుఁ గొన్నిచోట్ల సంధి యెంతమాత్రమును గలియకుండుటయుఁ గాన్పించుచున్నది. దీనికిఁ బ్రయోగములే యాధారముగాని నియమసూత్రములు చేయఁజాలము.

ఈక్రిందివానిలో సంధి చేయఁగూడమిని గమనింపుఁడు.

చిన్న+ఇల్లు=చిన్నయిల్లు
వెల+ఎంత=వెలయెంత
వాన+ఎక్కువ=వానయెక్కువ
ధర+ఎంత=ధరయెంత

వేళ+అయినది=వేళయయినది
తినక+ఇచ్చెను=తినకయిచ్చెను
రాక+ఏగెను=రాకయేగెను
చెప్పక+అరిగెను=చెప్పకయరిగెను
ఉన్న+ఊరు=ఉన్నయూరు
ఊయెల+ఊపుము=ఊయెలయూపుము
ఎండ+ఎక్కినది=ఎండయెక్కినది
కటకట+అనుచు=కటకటయనుచు
కలువ+ఎంతరమ్యము=కలువయెంతరమ్యము
కొంత+ఇచ్చెను=కొంతయిచ్చెను
కోయిల+అఱపు=కోయిల యఱపు
వేఁట+అందము=వేఁటయందము

## 13-వ అభ్యాసము.

ఈక్రిందివానిలో సంధి సంబాధమైన మార్పులను జేయుఁడు

1 నీవ (=నీవే)+ఇట్లున్న నితరు లేమందురు.
2 పడవ+అడుగున నీళ్ళు చేరును.
3 పిన్న+అనంగ నేల ?
4 చేతితో బడియ+అందుకొని బాదెను.
5 బడలిక+ ఎఱుఁగనివాఁడు
6 బొమ్మ+ ఆడినట్లాడుట.
7 మచ్చిక+ అగునట్లు చేయుట.

8 మేడ+ అందున్నాఁడు

9 మేత+ ఎంతవేసిన నంతయధికముగాఁ బాలిచ్చును.

10 చెంప+ అదురునట్లు కొట్టెను.

11 ఇంట నడ+ ఆడుచున్నాఁడు.

12 పతివ్రత+ ఆశయము భర్తృసేవయే.

కళలు, ద్రుతప్రకృతికములు :— కళలెవ్వియో, ద్రుతప్రకృతికము లెవ్వియో దెలిసికొనకపోవుటచేఁ జాలమంది కళకుఁదరువాత నచ్చుచేరినపుడు మధ్య 'న'కారముచేర్చుటయు ద్రుతప్రకృతికము తరువాతనచ్చుచేరినపుడు మధ్య 'య'కారము చేర్చుటయుఁ దటస్థించుచున్నది. అందుచే వ్రాఁతయందుఁ జాల తప్పులుగలుగుచున్నవి. కావునఁ గళలను ద్రుతప్రకృతికములను బాగుగఁ దెలిసికొనవలెను. కళకుఁ దరువాత నచ్చుచేరినచో సంధి కలియుటకాని సంధికలియనిచోట యడాగమమువచ్చుట కాని తటస్థించును. ఉదా:— వచ్చితిమి+ అని=వచ్చితిమని ఇంచుక+ ఇచ్చెను=ఇంచుక యిచ్చెను.

ఇట్టిచోట్ల నుగాగమ మెంతమాత్రమును జేయరాదు. ద్రుతప్రకృతికమున కచ్చుచేరినపుడు యడాగమ మెంతమాత్రమును జేయరాదు. ఉదా : నాతోన్+ అనెను=నాతోననెను.

ఇప్పుడు కళలను ముందుగఁ దెలిసికొందము.

1 విభక్తిప్రత్యయములలో డు, ము, వు, లు, కూర్చి, కై, పట్టి, యొక్క, సంబోధనములును.

2 క్రియలలో చేసిరి, చేసితిమి మొదలైన ప్రథమ ఉత్తమ పురుష బహువచనములును, చేసితివి, చేసితిరి మొదలైన మధ్యమ పురుషైక వచన బహువచనములును.

3 తిని, చేసి, పోయి మొదలైన క్త్వార్థకములును వ్రాయక, వండక మొదలైన వ్యతిరేక క్త్వార్థకములును.

4 'ను' వర్ణము చివరనున్నను ప్రథమావిభక్తులగుటచే మీను, చేను, వ్రాను, బోను, గూను, పేను, మేను, మొదలైనపదములును.

5 ఆశీరాద్యర్థకమైన "కాక" యనునదియును.

6 అన్ని, ఇన్ని, కొన్ని, పెక్కు, పలు, నీ, నా, మన, అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు, పెక్కురు, పలువురు, అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి, ఏమి, తాము, తారు, తమరు, మేము, ఏము, నల్లని, ఇంచుక, కొంచెము, బళి, బళా, అయ్యో, అకట, కటకట, అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు, అటు, ఇటు, ఎటు, ఏల, ఊరక, మిన్నక, చుమ్మీ, ఒండె, మఱి, ఒకొ, కాని, కాఁబట్టి, లేక, మిక్కిలి, వేగ :— ఇవికళలు.

ఈప్రకరణమునఁ బైని వ్రాసిన నియమమునుబట్టి క్రింది వానిలో సంధిమార్పులను జేయుఁడు. వీనియందుఁ బ్రత్యేకముగ విశేషసూత్రములచేఁ జెప్పినప్పుడుతప్ప నుగాగమము చేయకుండునట్లు జాగ్రత్త తీసికొనవలెను.

## 14-వ అభ్యాసము.

1 వాఁడు + అరిగినత్రోవ
2 నీవు + ఎందేగితివి.
3 దానికై + ఇట్టిపనిచేసితిని.
4 ఆవిషయమును గూర్చి + ఏమందువు.
5 అదృష్టమునుబట్టి + ఐశ్వర్యము.
6 భయపడి + ఊరకుండెను.
7 కష్టపడక + ఆశించిన లాభమేమి.
8 క్షేమముగలుగుఁగాక + అని దీవించెను.
9 దుర్బుద్ధిచేతనేగదా + అన్యాయ్యాచరణము ?
10 మిక్కిలి + అనురాగముతో.
11 మేను + అంతయు గందమలఁదికొనెను.
12 కొన్ని + అలవాట్లు.
13 పలువురు + అట్లు తలంచిరి.
14 తెలియనప్పుడు మిన్నక + (ఊరక + ) ఉండుటమేలు.
15 ఏల + అనఁగా.
16 ఇంచుక + ఓపిక.
17 ఏలొకొ + అని.
18 ఊరకుండుటయా లేక + అడుగుటయా.
19 అకట + ఎందేగుదాన !
20 వేవేగ + ఇటురమ్ము.

ఇప్పుడు ద్రుతప్రకృతికములను దెలిసికొందము.

1 విభక్తిప్రత్యయములలో నిౝ, నుౝ. లౝ, చేతౝ, చేౝ, తోడౝ, తోౝ, కొఱకుౝ, వలనౝ, కంటెౝ, లోౝ, లోపలౝ, కిౝ, కుౝ, అందుౝ, నౝ.

2 చేయుచుంటిౝ, చేసెదౝ మొదలైన ఉత్తమపురుషైక వచనములు.

3 చేసెౝ, చేయుౝ మొదలైన భూతతద్ధర్మార్థక ప్రథమ పురుషైక వచనములు.

4 కలిగెదుౝ, కావుతౝ మొదలైన ఆశీరర్థకములు.

5 చుౝ, అౝ, ఇనౝ, డుౝ:—ఇవి యంతమందుగల యవ్యయములు. చేయుచుౝ, చేయౝ. చేసినౝ, చేయుడుౝ.

6 ఏను, తాను, ఎంతయుౝ, ఎల్లౝ, వలెౝ, పోలెౝ, కావునౝ, కానౝ, కాఁబోలుౝ, గ్రక్కునౝ, క్రమ్మఱౝ. కనుకౝ, దనుకౝ, దాఁకౝ, మఱియుౝ, పిమ్మటౝ, పిదపౝ, తరువాతౝ, మీఁదౝ, అంతటౝ, వెండియుౝ, కడుౝ, ఇఁకౝ, ఎట్టకేౝ, ఎందేౝ, ఎట్టకేలకుౝ, ఎట్టకేనిౝ, మిగులౝ, వెంటౝ, వెంబడిౝ, చాలౝ, అటౝ, ఎడలౝ, కాౝ, కౝ, రాౝ, అటులౝ, ఇటులౝ, ఎటులౝ, ను, ఉౝ, ఐనౝ, మెయిౝ, పైౝ, కూడౝ, మరలౝ, తిరుగౝ, అయినౝ, బాగుగౝ, పైనిౝ, తప్పౝ, అయ్యెౝ, కోలెౝ.

ఈక్రింది సంధులను బాగుగ గమనింపుఁడు.

తరువాతన్ + ఏమాయెను = తరువాత నేమాయెను?
అందముగాన్ + ఉన్నది = అందముగానున్నది.
ఎంతయున్ + ఆనందము = ఎంతయు నానందము.
ధీరునివలెన్ + ఉన్నాఁడు = ధీరునివలె నున్నాఁడు.
చేతితోన్ + అందికొని = చేతితోనందికొని.
నాకొఱకున్ + ఇచ్చెన్ = నాకొఱకిచ్చెన్, నాకొఱకునిచ్చెన్
చూచుచున్ + ఉన్నాఁడు = చూచుచున్నాఁడు = చూచుచు నున్నాఁడు.
నాయందున్ + అనుమానము = నాయందనుమానము = నాయందు ననుమానము,
నన్నున్ + అడిగెన్ = నన్నడిగెన్, నన్ను నడిగెన్.
నాకున్ + ఇచ్చెన్ = నాకిచ్చెన్, నాకు నిచ్చెన్.

## 15-వ అభ్యాసము.

ఈక్రిందివానిని గలుపుఁడు.

1 ధర్మాత్మునిన్ + అందఱును ప్రేమింతురు.
2 నన్నున్ + ఏకారణమున ద్వేషించుచున్నావు.
3 నీచేతన్ + ఐనపనిని నీవుచేయుము.
4 అన్యాయముచేన్ + అపకీర్తి సిద్ధించును.
5 గోటితోన్ + అగుపని గొడ్డంటఁజేయుట.
6 నీకొఱకున్ + ఉంచినదానిని నీవే గ్రహింపుము
7 అందువలనన్ + ఇంతముప్పువాటిల్లినది.

8 ఇంతకంటెన్ + అన్యాయ్యముండఁబోదు.
9 నీలోన్ + ఉన్న దుర్గుణములను వదలుము.
10 నీకున్ + ఎంత చెప్పినను దెలియకున్నది.
11 చూచుచున్ + ఊరకుంట న్యాయమా ?
12 న్యాయముగఁ బ్రవర్తించినన్ + ఎవ్వరును నిందింపరు.
13 ఇది యెంతయున్ + అన్యాయ్యము.
14 నీవలెన్ + ఇట్లాచరించినవా రెవరు ?
15 కావునన్ + ఊహించి చెప్పుము.
16 ఇంతదనుకన్ + ఎవ్వఁడునురాలేదు.
17 మఱియున్ + ఇట్లనియె:
18 పిమ్మటన్ + ఏమిచేయనగున్ ?
19 తరువాతన్ + ఏమాయెను ?
20 కడున్ + అలసిపోయెను.
21 వానివెంబడిన్ + అరుగుట మంచిదికాదు.
22 ఇది మిగులన్ + అన్యాయ్యము.
23 నాయెడలన్ + ఇంత ద్వేషమేల ?
24 క్షేమముగాన్ + ఉన్నాఁడు.
25 నే నీసంగతి బాగుగన్ + ఎఱుఁగుదును.
26 వృక్షముపైన్ + ఉన్నది.
27 మరలన్ + ఇట్లుచేయుట సరియా.

## 16-వ అభ్యాసము.

కళాంతములను ద్రుతాంతములను దెలిసికొని యీక్రింది వానిలో లోపించిన స్థలముల నక్షరములతోఁ బూరింపుఁడు.

1 ఇంతమాత్రమున——మయినది ?

2 ఇంచుకంత——విశ్వాసము లేని సేవకు——ంచ రాదు.

3 మనస్సులో——న్న తలంపెవ్వ రెఱుఁగుదురు ?

4 వానికై——ంత శ్రమపడుచున్నాను.

5 ఏమియుఁజేయక——ర కుండుట మంచిదికాదు.

6 శుభముగలుగుఁగాక——ని దీవించెను.

7 నాతో——మంటివి ?

8 సంపదలెన్ని——న్నను సంతానము లేకున్న వ్యర్థమే.

9 ఇదికడు——న్యాయ్యము. (=న్యాయ్యముకానిది)

10 ఎన్ని చేసిన——మి ఫలము ?

11 లోభిత్వముచే——నర్థముకలుగును. (=కీడు)

12 ఊరక——న్యాయమునకు——డి గట్టనేల ?

13 వానికి నాయెడల మిక్కిలి——నురాగము.

14 మీరు సుఖముగా——న్నారా ?

15 మాపై——ంత కోపమేల ?

16 వ్యయము రాబడినిబట్టి——నరించుట మేలు.

17 ఏమియుఁజేయలేక——పని——వలంబించితిని.

18 ఇతరులకష్టములనుజూచుచు—రకుండుటన్యాయ్యమా?

19 స్వయంకృషివలన—నందముకలుగును. (=సంతోషము

20 అటుపిమ్మట——ల్లవారును వెడలిపోయిరి.

21 ఆలోచింపక పనులను వేవేగ——నరింపరాదు.

22 సంపదలు రా——డ్డు పెట్టువాఁడుండునా ?

23 కావున——బద్ధమాడినవాఁడెప్పటికైనను బట్టుపడును.

24 కాఁబట్టి—ట్లనవలసివచ్చినది.
25 మీకునామీఁద—నుగ్రహము తప్పినది.

## ఇతరదోషములు.

ఉకారాంతపదముమీఁద 'కు' అనుప్రత్యయమువచ్చునెడల సాధారణముగ 'న' కారము, 'కు' ప్రత్యయమునకు ముందురావలెను.

| దుష్టరూపము | క్రమరూపము |
| --- | --- |
| రాజుకు | రాజునకు |
| అందుకు | అందునకు |
| గృహముకు | గృహమునకు |
| మనస్సుకు | మనస్సునకు |

క్రియలలోఁ ప్రార్థనార్థకమును వ్యతిరేకప్రార్థనార్థకమువలెఁ గొందఱు వ్రాయుదురు. అట్లుచేయరాదు.

| దుష్టరూపము | నిర్దుష్టరూపము |
| --- | --- |
| చేయమనెను | చేయుమనెను |
| తీయమనెను | తీయుయుమనెను |
| తినమనెను | తినుమనెను. |

'చు' వర్ణాంతధాతువులైన క్రియారూపములలో 'చుదు' లకు బదులుగా 'తు' వ్రాయవచ్చును. యువర్ణాంత ధాతువులకీ మార్పు చెల్లదు. కావున

చూచుదురు=చూతురు, పిలుచుదురు=పిలుతురు, తెచ్చుదురు=తెత్తురు, నేరుచుదురు=నేర్తురు, అని వ్రాయవచ్చును.

కాని చేతురు, కోతురు, వ్రాతురు, నేతురు, మొద లైన రూపములు వ్రాయరాదు. అవి 'యు' వర్ణాంతధాతువులు గాన వానియందీ మార్పు పనికిరాదు. ఆత్మనేపదార్థమున 'కొను' నకు 'క'కారాదేశము చేయరాదు. అందుచే చేసుక, తీసుక, చూచుక మొదలైనవి దుష్టరూపములు.

'కొను' చేర్చినపుడు 'యు' వర్ణాంతధాతువుల తుది 'ఉ'కారమునకు బదులు 'ఇ'కారము తప్పక వచ్చును. అప్పుడు 'య'కు 'స'కారమువచ్చును. కావునఁ జేసికొని, తీసికొని, వ్రాసి కొని, మోసికొని, పోసికొని అని వ్రాయవలెనే కాని మఱియొక విధముగా వ్రాయరాదు. యువర్ణాంతములుగాని యితర ధాతువులలో

| | |
|---|---|
| వండుకొని | వండికొని |
| నేర్చుకొని | నేర్చికొని |
| ధరించుకొని | ధరించికొని |

అని వ్రాయవచ్చును.

ఇ, టి, తి వర్ణము లౌపవిభక్తికములు. కొన్ని నామ వాచకములకు విభక్తిప్రత్యయములను జేర్చునపు డీయౌప విభక్తికములను వాడవలెను.

| వ్రాయఁగూడని రూపములు. | వ్రాయఁదగినరూపములు. |
|---|---|
| కాలును | కాలిని |
| గోరును | గోటిని |
| చేయితోఁ | చేతితోఁ |

| | |
|---|---|
| ప్రమానుకున్ | ప్రమానికిన్ |
| నీరునందున్ | నీటియందున్ |
| నేయితోన్ | నేతితోన్ |
| ఊరును | ఊరిని |
| నోరును | నోటిని |
| మిన్ను యందున్ | మింటియందున్, మింటన్ |

ప్రేరణరూపములను బాగుగ గుర్తింపమిచే వ్రాయించు, చేయించు అనుటకు బదులుగా రాపించు, చేపించు అని పొరపాటున వ్రాయుచున్నారు. ఈ దిగువను గొన్ని ప్రేరణరూపముల నిచ్చుచున్నాము.

| ధాతువు. | ప్రేరణరూపము. |
|---|---|
| మగుడు | మగుడుచు, మగిడించు |
| కను | కనిపించు, కానిపించు |
| మాను | మానుచు, మానుపు, మానిపించు |
| తడియు | తడుపు |
| నేరుచు | నేరుపు |
| అగు | కావించు |
| వచ్చు | రావించు, రప్పించు |
| చొచ్చు | చొనుపు, చొప్పించు |
| పెరుగు | పెనుచు, పెంచు |
| పోవు | పుచ్చు, పనుచు, పంచు, పనుపు, పంపు |
| అను | అనిపించు |
| కూడు | కూరుచు, కూడించు |

| | |
|---|---|
| చెడు | చెఱుచు, చెఱుపు |
| పడు | పఱుచు |
| నొచ్చు | నొంచు, నొప్పించు |
| అప్పు | అప్పగించు, అప్పించు |
| వ్రాయు | వ్రాయించు |
| చేయు | చేయించు |

పత్వరూపములు గలుగు పద్ధతు లెఱుంగకుండుటచే గొందఱు ప్రార్థించక, నడిపించఁబడు, పఠించించు మొదలైన తప్పులను వ్రాయుచున్నారు.

ఈ క్రిందివానిలోని పత్వరూపములను గమనింపుఁడు.

ప్రేరణమున 'ఇంచు' చేరినపుడు కొన్నిచోట్ల చకారమునకుఁ బకారమగును. పఠింపించు.

అన్ అంతమున—రక్షింపఁబోయెను. ప్రార్థింపఁదలంచెను.

వ్యతిరేకార్థమున—పాఠములు పఠింపమిని నష్టముగలుగును;

నీవు రక్షింపకున్న నాకు దిక్కెవరు.

| | | | |
|---|---|---|---|
| భవిష్యదర్థమున | భక్షింపఁగలను | రక్షింపఁగలను | |
| కర్మణ్యర్థమున | భక్షింపఁబడిన | రక్షింపఁబడిన | |
| ప్రార్థనార్థకమున | భక్షింపుము | రక్షింపుము | కావింపుము |

నిశ్చయార్థమందును సముచ్చయార్థమందును వాడఁబడు యు, ను, లను బాగుగఁ దెలిసివాడవలెను.

దేవియును, దేవరయును; రాముడును, సీతయు.

గుఱ్ఱమును, గాడిదయు; సుగ్రీవుడును, వాలియు.

బాతును, హంసయు; పావురమును, చిలుకయు.

పై యుదాహరణములనుబట్టి చూడఁగా ఉకారాంత పదములకు 'ను' చేరుటయును, అకార ఇకారాంతపదములకు 'యుఁ' చేరుటయును గాననగును. దీనికి మార్పుగా 'సీతను రాముడుయును' అని వ్రాయరాదు.

ద్రుతప్రకృతికములకు (1) పరుషములు పరమగునపుడు పరుషములు సరళములగుటయు వానిముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు గలుగుటయును. (2) సరళములు పరమగునపుడు ద్రుతమునకు, లోపము, స్వత్వము, పూర్ణబిందువును, సంశ్లేషమును గలుగుటయు, (3) స్థిరములు పరమగునపుడు ద్రుతమునకు లోపమును సంశ్లేషమును గలుగుటయును నితర వ్యాకరణముల మూలమునఁ దెలిసికొననగును. ప్రథమావిభక్తిమీఁదను గళలమీఁదను పరుషములు చేరినచో నవి బహుళముగా గ, స, డ, ద, వ, లుగా మారును. కాని యట్టిచోట్ల గ, జ, డ, ద, బ, లుగా మార్చరాదు.

## 17-వ అభ్యాసము.

ఈక్రిందివానిలోఁ గళలను ద్రుతప్రకృతికములను దెలిసికొని గ, స, డ, ద, వ; గ, జ, డ, ద, బ, ఆదేశములవలనఁ గలుగు మార్పులను జేయుఁడు. మార్పుల స్థలములలో నవసరమైనచోట బిందువునుగూడ వాడుఁడు.

1 ఈపనిని + చేయువాఁడెవఁడు.

2 అట్లుచేయుటచేత + కలహము ప్రాప్తించును.

3 వ్యాసుఁడిట్లు + చెప్పె.

4 మహాపురుషు లేది+పలికినను సత్యంబగు.

5 ధీరులు చేయ+పూనినపనిని సాధింతురు.

6 పాత్రతయెఱిఁగి దానము+చేయుము.

7 నీవలె+కావించినవా రితరులు+కలరె.

8 నీవువచ్చుటయు+పోవుటయు+తెలియదాయె.

9 ఎమటివానిమనస్సు నొవ్వ+పలుకరాదు.

10 చుక్క+పొడిచిన తఱిని+పయనమైతిమి.

సరళస్థిరవర్ణములకు ముందు ద్రుతము లోపించుట చూడుఁడు

చేయన్+రాదు=చేయరాదు.

ఇరుచేతులన్+బాణములు=ఇరుచేతులబాణములు

శిరమునన్+ధరియించి=శిరమునధరియించి.

ఉదంతతద్ధర్మార్థకవిశేషణమున కచ్చుపరమగునపుడు నుగాగమమగుటయును (ఉదా:—చేయునతఁడు, వండునది,జరుగునది) షష్ఠీతత్పురుషసమాసములందు ఉకార ఋకారములకు నచ్చు పరమగునపుడు నుగాగమమగుటయును (ఉదా:—రాజునాజ్ఞ, పితృనానతి) కర్మధారయములందు ఉకారమున కచ్చుపరమగు నపుడు టుగాగమమగుటయు విద్యార్థులు బాగుగ నెఱిఁగి యుండవలెను (ముద్దుటుంగరము)

## సమాసదోషములు.

సమాసములను గుఱించి విశేషాంశములన్నియును ప్రత్యేక వ్యాకరణముల సహాయమునఁ దెలిసికొననగును. ఇందు సమాసములు నిర్మించుటలోఁ బలువురు గావించు పొరపాటులను మాత్రమే తెల్పెదము.

సంస్కృతపదములను దత్సమములుగా మార్చి యటు పిమ్మట వానిని గేవలాంధ్రపదములతో సమసింపఁజేయ వచ్చును గాని కేవల సంస్కృతపదములతో నచ్చ తెనుఁగు పదములను జేర్చి సమాసములు చేయరాదు. ఈవిషయము నెఱుంగకయును, సంస్కృతపదము లెవ్వియో, అచ్చ తెనుఁగు పదము లెవ్వియో తెలిసికొనఁజాలకయుఁ బలువురు తప్పులు వ్రాయుచున్నారు. కావున నిట సంస్కృతపదములను దెలుఁగు పదములను దెలిసికొను విధమును స్థూలముగ వ్రాయుదుము.

1 సంస్కృత సంధిసూత్రములచే నేర్పడిన సమాసములలోని పదములన్నియు సంస్కృతపదములే.
అస్మత్ + మత(ము)=అస్మన్మతము.
('ము' తత్సమమగుటకు వాడెడు ప్రత్యయము)
ముర + అరి (తత్సమమగుటకు 'అరిః' అను దానిలోని విసర్గము లోపించినది)
పితృ + ఆజ్ఞ =పిత్రాజ్ఞ ('ఆజ్ఞా' లోని దీర్ఘము హ్రస్వమైనది)

2 తెలుఁగులో ఋ, ౠ, ఌ, ః, ఖ, ఘ, ఙ, ఛ, ఝ, ఞ, ఠ, ఢ, థ. ధ, ఫ, భ, శ, ష—వర్ణములు లేవు గాన నీవర్ణములుగల పదములు సంస్కృతపదములే.
కృష్ణః, భక్తిః, శబ్దః.

3 ప్ర, పరా, అప, అను, అవ, సమ్, ని, నిర్, దుర్, వి, అధి, సు, ఉత్, పరి, ప్రతి, అభి, అపి, ఉప, ఆజ్

అతి— మొదలగు నుపసర్గలు మొదటఁ గలిగి సమసించిన పదములు సంస్కృతములు. ఈయుపసర్గలతోఁ దెలుఁగు పదములను జేర్చి సమాసము చేయరాదు. కావున దుర్నడత, దురలవాటు, నిర్భోగమాటము, ప్రతివాడు మొదలైనవి తప్పులు—

4 సంయుక్తములుగల పదములు సాధారణముగ సంస్కృత పదములు. తీవ్ర(ము), కష్ట(ము), ఆప్త (+ఉ+డు), ఆర్ద్రి(ము), వత్సర(ము).

5 స్థిరాక్షరములకు ముందు పూర్ణానుస్వారముగల పదములు సంస్కృతపదములే. పింఛ(ము), ఖండ(ము), శంఖ(ము), వింశతి, స్తంభ(ము) మొదలైనవి. తెలుఁగునఁ బరుషసరళములకు ముందుమాత్రమే బిందువుండును. ఉదా:— దొంగ, బొంత, చెంప, కొండ, చెంబు.

6 ఎ, ఒ, ఁ, చే, జే, ఱ,— ఈ యాఱక్షరములును దెలుఁగుననేగాని సంస్కృతమునలేవు. కావున నీ యక్షరములుగల పదములు సంస్కృతపదములు గావు. సంస్కృత ప్రాతిపదికముతో నచ్చతెనుఁగుపదములుచేర్చి సమాసము చేయరాదని యిదివరలోఁ జెప్పితిమి. కావున రామానతి, మధురబాసలు, మంచుమయకొండలు, పరశురామతండ్రి, బహుగా,అనేకమంది, బహుగొప్ప, మేలుకరము, న్యాయతీర్పులు,

మొదలైన సమాసములు దుష్టసమాసములు. వానికి మాఱుగా రామునానతి, మధురభాషలు, హిమమయపర్వత

ములు, పరశురామపిత, మిక్కిలి, పెక్కుమంది,మిక్కిలిగొప్ప, లాభకరము, న్యాయపుఁదీర్పులు అని వ్రాయవలెను. ప్రాతిపదికములకు డుజ్ (అరసున్నముందుగల'డు') ను, ఉత్వము మొదలైనవియును జేర్చి వానిని దత్సమపదములుగా మార్చుకొన్నపిమ్మట నాతత్సమపదములతోఁ దెలుఁగు పదములను జేర్చి సమాసము చేయవచ్చును. సమాసములో నడుమ విభక్తి ప్రత్యయములు లోపించిపోవును. సమాసము చివరను దెలుఁగు ప్రత్యయములు చేరును.

| ప్రాతిపదికము. | తత్సమరూపము. | తెలుఁగుతత్సమములసమాసము. |
|---|---|---|
| రామ | రామ్ + ఉ + డు = రాముఁడు ('ఉ', 'అ' స్థానములో వచ్చినది) | రామునానతి |
| వృద్ధ | వృద్ధుఁడు, వృద్ధు | వృద్ధుమాటలు |
| నీచ | నీచుఁడు, నీచు | నీచుతలంపులు |
| వృక్ష | వృక్షము | వృక్షపునీడ |
| ధర్మ | ధర్మము, ధర్మువు | ధర్మంపుఁబెంపు |
| హరి | హరి | హరిమాటలు |
| గురు | గురువు | గురునానతి |
| గో | గోవు | గోవుపాలు |
| విష్ణు | విష్ణువు, విష్టుఁడు | విష్ణువునిల్లు |
| విద్యా | విద్య | విద్యయొప్పు |
| సీతా | సీత | సీతయందము |
| వణిక్ (జ్) | వణిక్కు, వణిజుఁడు | వణిజునిల్లు |
| ఆపత్ (ద్) | ఆపత్తు,ఆపద | ఆపదప్రొక్కులు |

## అర్థబిందువు వాడవలసిన స్థలములు.

అర్థబిందువు సిద్ధము, సాధ్యము నని రెండువిధములు. వ్యాకరణపు మార్పువలనఁగాక కొన్ని పదములయందు స్వతస్సిద్ధ గామునుండునది సిద్ధబిందువు.

సిద్ధబిందువుగల పదములు గొన్ని యీదిగువ నుదహరింపఁబడినవి. అఁట,(వృత్తాంతమును చెప్పుటను దెల్పును) అణఁకువ, అణఁగు, ఆఁకలి, ఆఁడుది, ఆఁదోఁక, ఆఁబోతు, ఆఁగు, ఇఁక, ఈఁగ, ఈఁటె, ఈఁదు, ఊఁక, ఊఁకొను, ఊఁగు, ఊఁదర, ఊఁచు, ఊఁపు, ఏఁడాది ఏఁచు, ఏఁబది, కాఁక; (తాపము) కాఁడి, కాఁపు, కాఁడ, కూఁకటి. కూఁతురు, కెలఁకు, కొలఁది, కోఁతి, గీఁటు, గూఁడు, గోఁకు, గోఁచి, చీఁకటి, చీఁకు, చీఁపురు, చేఁదు, చేఁప, చేఁత్రాడు, చూఁప, చాఁపు, తరఁగ, (కెరటము) తాఁకు, తాఁబేలు, తీఁగ, తూఁగు, తూఁడు, తేఁకువ, తేఁటి, తోఁక, తోఁట, తోఁచు, తోఁడేలు, తోఁ బుట్టువు, తెలుఁగు, తెఱుఁగు, తఱుఁగు, తలఁబ్రాలు, కలుఁగు, (బొక్క) ఎఱుఁగు, ఎలుఁగు, దాఁక, (దనుక) దాఁగు, దాఁపఱికము, దూఁకు, దోఁచు, నలుఁగు, నాఁగలి, నాఁడు, నాఁడెము, నెలఁత, నేఁడు, పడఁతి, పాఁడి, (=పాలు) పాఁతు, పూఁట, పెనఁగు, పెరుఁగు, పేఁడ, పేరఁటాలు, పోఁచ, పోఁగు, పోఁడిమి, ప్రాఁకు, ప్రాఁత, బాఁపన, బాఁదు, బీఁట, బూఁజు, బెడఁగు, బోఁటి, (=వంటి) మగఁటిమి, మఱుఁగు, మ్రాఁకు, మాఁటు, మాఁడు, మీఁగడ, మీఁదు, మునుఁగు, మూఁకుడు, మూఁగ, మూఁడు, మూఁపు, మెలఁకువ, మేఁక, మోఁకటించు, మోఁకాలు, రేఁగు, రోఁకలి,

రోఁజు, ఱేఁడు, లేఁగ, లేఁత, లోఁకువ, లోఁతు, వడఁకు, వలుఁద, వాఁగు, వాఁచు, వాఁడి వీఁక, వీఁగు, వీఁపు, వెడఁగు, వెడఁద, వెరఁగు, వెలఁది, వేఁట, వేఁగి, వేఁచు, వేఁడి, వేఁడు, వేఁపు, ప్రేఁకన, సోఁకు.

సాధ్యబిందువుండు స్థలములు.

1 విభక్తిప్రత్యయమగు 'డు' అనుదానికి ముం దర్ధబిందువుండును. రాముఁడు,వాఁడు,వీఁడు(=ఇతఁడు). 'వ్రాయుచున్నాఁడు' మొదలైన ప్రథమావిభక్తిలోనున్న కర్తను బోధించు క్రియాపదములలోను నర్ధబిందువుండును. చేయఁడు, లేఁడు, పోఁడు.

2 ద్రుతప్రకృతికముమీఁద వచ్చిన పరుషములు సరళములు
4 కాఁగా వానిముందున్న ద్రుతము బిందువుగా మాఱును.
ఉదా:—చేయఁబోయి, అందువలనఁగలిగిన, వానికిఁగల.

3 'యు'చివరఁగల ధాతువులనుండి పుట్టిన 'త'వర్ణాంత కృదంతములలో నఱసున్న యుండును.

పూఁత, కోఁత, రోఁత, మేఁత, చేఁత.

4 స్త్రీలింగద్యోతకములగు వగలాఁడి, వన్నెలాఁడి, చిన్నెలాఁడి మొదలగు శబ్దములలో నఱసున్న యుండును.

5 లేనిది అను భావమునుదెల్పు ముక్కిఁడి, వాలిఁడి, సిగ్గిఁడి మొదలైన పదములలో నఱసున్న యుండును.

6 కొలను, మ్రాను, గోను మొదలైన శబ్దములలోని 'ను' వర్ణమునకు 'కు' గాని, 'గు'గాని' యాదేశమైనప్పుడు వానిముం దఱసున్న యుండును.

కొలఁకు, మ్రాఁకు, గోఁగు, రేఁగు.

7 నాము, పాము మొదలైన శబ్దములలో 'ము'వర్ణము నకు 'ప' ఆదేశమైనపుడు దానిముం దర్థబిందువుండును.
నాఁపచేను, పాఁపఱేఁడు.

---

# III

## రచనాప్రకరణము.

భాష వాగ్రూపమునను లిఖితరూపమునను బ్రచారము గాంచుననియు నట్టిభాషను వాడుటలోఁగల నేర్పునుబట్టి యొక మానవుని పాండిత్యము నిర్ణయింపనగుననియు మొదటఁ దెల్పియుంటిమి. సర్వజ్ఞుఁడగుట యెట్టి మానవునికిని శక్యము గాదు. కావునఁ బ్రతిమనుజుఁడును దన మేధాసంపత్తి కనుగుణముగ యోగ్యమైనట్టి భాష నభ్యసించి దానిని నిర్దుష్టము గావించుకొనవలెను. భాషను దోషరహితము గావించుకొనుటకుఁ బ్రమాణ మెద్దియను సందేహ మిటఁ బొడకట్టును. శబ్దజాలమును గ్రమముగ నడిపించుటకు వ్యాకరణము పడవ చుక్కానివంటిది. చుక్కాని (కర్ణము)కి స్వాధీనమై పడవయంతయుఁ గదలుచుండును. అట్లేవ్యాకరణమునకు వశమై శబ్దజాలమును వాక్యజాలమును నడచుచుండును: కాని చుక్కాని పడవకంటె ముందు నిర్మింపఁబడనట్లు భాషకంటె ముందు వ్యాకరణము

నిర్మింపఁబడును. కొంతకాలము భాష ప్రచారము నొందినపిదప నాభాషను వాడెడివారిలో శిష్టుల ప్రయోగముల నాధారముగాఁ జేసికొని వ్యాకరణము బయలుదేరును. "ముందు వచ్చిన చెవులకంటె వెనుకవచ్చిన కొమ్ములు వాఁడి" యన్నట్లు, ముందుపుట్టిన భాషకంటె వెనుకజన్మించిన వ్యాకరణమే బలవత్తరమగును. వ్యాకరణమునకు శిష్టులప్రయోగములే శరణ్యము లంటిమి గాన శిష్టులన నెవరు, కాలపరిణామమునుబట్టి నూతన శిష్టు లుద్భవింపరా, వారి ప్రయోగములనుబట్టి వ్యాకరణము మార్పును జెందుచుండవలదా? యను ప్రశ్న లుదయించును. శిష్టు లెల్లకాలములందును నుద్భవించుచుండుటయు వారిప్రయోగము లాదరార్హములగుటయు సత్యమే. కాని భాషతఱచుగాను వేగముగాను మాఱుచుండినచో చాల నిక్కట్టులు దటస్థించును. ఒక దశాబ్దములోని వారిభాష తరువాత దశాబ్దములోనివారికే యర్థము కాకపోవలసివచ్చును. కావున నొకకాలమందలి పరమశిష్టుల ప్రయోగముల నాధారము గావించుకొని వెలువడిన వ్యాకరణము గొన్ని శతాబ్దములవరకుఁ బ్రమాణముగా నుండుట యత్యవసరము.

పై సూత్రమునుబట్టియే నన్నయ, ఎఱ్ఱన, తిక్కనల భారత ప్రయోగముల మూలముగను, నటుతరువాత జన్మించిన కొందఱు మహాకవుల ప్రయోగముల మూలముగను మనకొక వ్యాకరణము సిద్ధించి ప్రచారములోనున్నది. దానిని మన మూఁతగాఁగొని రచనానిర్మాణము గావించుట మేలు. ఆంధ్రభాషకు సరియైన వ్యాకరణము లేదను వాదముతోను,

గ్రాంథిక భాషకు సరియైన ప్రమాణము లేదు గావున సహజ మగు వ్యావహారిక భాషనే వాడవలెనను వాదముతోను మనకుఁ బ్రస్తుతము ప్రసక్తి లేదు.

కావున విద్యార్థులారా! మీ భావములను, శక్తిసామర్థ్యములను మేధాశక్తిని బరీక్షించుటకు మీ వ్యాసరచనలే యాధారములుగదా! మీ వ్యాసములు దోషగ్రస్తములై విసుగుపుట్టించుచున్నచో మీరు పరీక్షాధికారుల మన్ననకెట్లు పాత్రులుకాఁగలరు? పరీక్షలం దెట్లుత్తీర్ణులు కాఁగలరు? కావున మీకు సర్వవిధములను దోడ్పడుటకు రచనా విషయమునఁ గొన్నిహితోక్తుల నిట వ్రాయఁబూనితిమి.

వ్యాసలేఖనము విషయమున గమనింపవలసిన విషయములను, బాహ్యవిషయములనియు, నాంతరంగిక విషయములనియు రెండు విభాగములు గావింతము.

బాహ్యవిషయములు :—కాగితముమీఁద నెచ్చట నెట్లు వ్రాయవలయునో మీయుపాధ్యాయుల మూలముననే గ్రహించుట మంచిది. కాగితములో నెడమవైపునను మీఁది భాగమునను గ్రిందిభాగమునను గొంత కాళీస్థలమును విడువవలెను. పరిచ్ఛేదములను (paragraph) బంక్తి మొదటనే ప్రారంభింపక కొంతస్థలమునువిడిచి ప్రారంభింపవలెను. అక్షరములు స్పష్టముగాను, నిలువుగాను నుండి మిక్కిలి పెద్దవియునుగాక మిక్కిలి చిన్నవియునుగాక యుండవలెను. గొలుసుకట్టు వ్రాఁత మానుటమంచిది. విసర్గమును, ఒత్తు అక్షరములను, దలకట్టుగల యక్షరములను దెలిసికొని వ్రాయవలెను. ఒత్తుగల బకారము

నకు మాత్రమే తలకట్టుండును. ఉదాహరణము:-భక్షింతురు, బంతి,భద్రము,బలము. ఖకారమును, భకారమును నొకేమాదిరిగ వ్రాయరాదు.

పంక్తికి మొదట నిండుసున్నగాని, యరసున్నగాని విసర్గముగాని పొల్లు హల్లుగాని వ్రాయరాదు. కుంభకర్ణుఁడని వ్రాయవలసివచ్చినచో మీఁది పంక్తిచివరను 'కు' వ్రాసి దాని క్రిందిపంక్తి మొదట 'ంభకర్ణుఁడు' అనిప్రారంభించి వ్రాయరాదు.

కొందఱు ఘ, షలకు భేదము గమనింపలేక యొకదానికి మాఱింకొక దానిని వ్రాయుచుందురు. ఈక్రిందిపదములను గమనింపుఁడు. ఘనము, ఘట్టము, మేఘము ఇషువు, జిగీషువు.

కొందఱు బు, ఋ లను సరిగా వ్రాయఁజాలరు. బుధుఁడు, బుద్ధి, బుజము, ఋతువు, ఋజువు.

ఘు,ఝు,లను జాగ్రత్తగ గమనింపుఁడు. మేఘుఁడు,లఘువు, ఘుర్ఘురించు, ఝషము, ఝుంకారము. హల్లులక్రింద ఋకారము వ్రాయుటలోఁ జాలమంది తప్పుచుందురు. కృష్ణుఁడు, కృషి, సుకృతము, పృష్ఠము, అని వ్రాయవలెను గాని కృుష్ణుఁడు కృుషి, సుకృుతము, పృుష్ఠము అని వ్రాయఁగూడదు.

మ,య,ల నొకదాని కొకటివ్రాయుచుందురు. 'మ'కు సున్న చిన్నదిగా నుండి తలకట్టు సున్నకు తిన్నఁగా నెత్తిమీఁద నుండును. 'య'కు సున్న పెద్దదిగా నుండును. న, మ, య, గుణింతములను విద్యార్థులు పలుమాఱు వ్రాయుట మంచిది.

తావత్తునకును, ఐవత్తునకును భేదము బాగుగ నెఱిఁగి యుండవలెను. తావత్తు కుడివైపుకుండి యెడమ వైపునకుఁ

బోవును. ఉదాహరణము:— మొత్తనిది, భక్తి, యుక్తి. ఐవత్తు ఎడమవైపునుండి కుడివైపునకుఁ బోవును.

ఉదాహరణము. శైలి, అల్లైన, ఏడ్దైనను, ఎత్తైన.

ఆజ్ఞ, ప్రజ్ఞ, విజ్ఞానము, జ్ఞప్తి మొదలైన పదములను వ్రాయుట విద్యార్థులు బాగుగ నేర్చుకొనవలెను.

విరామపు చిహ్నములనుసందర్భమునుబట్టి వాడవలెను.

పూర్ణవిరామము . Full stop వాక్యము పూర్తియైనపుడు వాడెడు గుర్తు. ఉదా: పక్షులెగిరెను.

అల్పవిరామము , coma వాక్యములో సంగముగా నుండు కొంత యభిప్రాయము వ్రాసినపిమ్మట వాడెడుగుర్తు.

ఉదా: ఆదికవులకు నమస్కరించి, పండితులను మనమునఁ గొనియాడి, నే నీ ప్రయత్నమునకుం బూనితిని. ఈపని చేయుటయా, మానుటయా, యను నిశ్చయ మెట్లు తేలును ?

అర్ధవిరామము ; Semi colon ఇది పూర్ణవిరామముకంటెఁ గొంచెము తక్కువ.

ఉదా: అతఁడాపనిని త్వరపడి చేసివైచెను; వెంటనే పశ్చాత్తాపము నొందఁజొచ్చెను.

ప్రశ్నార్థకము ? Mark of interrogation

ఉదా: మాతృభాషయెడ నాదరమువలదా ?

రాగచిహ్నము ! Mark of exclamation ఆహ్వానమును మనోభిప్రాయము లగు సంతోషవిషాదాశ్చర్యములను దెలుపునపుడు వాడెడుగుర్తు.

విద్యార్థులారా! ఉన్నతపాఠశాలలయం దాంధ్రభాష కెట్టి దుర్గతిపట్టినది!

ఉద్ధరణ (ప్రమాణ) చిహ్నము " " Quotation marks అన్యభాషా పదములను వాడవలసి వచ్చినపుడును, నిద్ద తెమరుగ మాటలాడుచున్న వాక్యములను దెల్పునపుడును, నితరుల వాక్యములు, సామెతలు మొదలైనవాని నుపయో గించుకొనునపుడును వాడెడు గుర్తు.

ఉదా:— మనము "అహింసా పరమోధర్మ" యను న్యాయమును మఱువరాదు.

వెంటనే యాతఁడు "నీవిట్లు దలంచుట ధర్మమగునా" యని మందలించెను.

ఐరోపాలో 'హిట్లరు' 'ముసొలోని'ల యాధ్ధత్యము మితిమీఱుచున్నది.

రచనలో నంకెలనుగాని, పొడి యక్షరములనుగాని, సంక్షిప్తచిహ్నములనుగాని వాడరాదు.

## ఆంతరంగిక విషయములు.

విషయ సమాలోచనము:— వ్రాయఁ దలఁచుకొనిన విషయమును గుఱించి యొకమాఱు పూర్తిగ నాలోచింప వలెను. అంశముల నన్నిఁటిని నొకమాఱు స్మృతిపథమునకు దెచ్చుకొన్నచో వానిని గ్రమపఱచుటకు వీలు కలుగును. విషయమును బూర్తిగ నాలోచింపక వ్రాయఁ మొదలిడు వా రొక విషయమును వ్రాయఁబూని వేరొక విషయముతో ముగిం

తురు. కొందఱు విద్యార్థులు పరీక్షాధికారి యడిగిన విషయముయొక్క యభిప్రాయమును గుఱించి నిశ్చయించుకొనకయే వ్రాయుటకుఁ బ్రారంభించి, తమ మనస్సునకుఁ దట్టిన విరుద్ధ విషయము నొకదానిని వ్రాసి పరీక్షామందిరమునుండి వెలుపలికి వచ్చి యితర బాలురు చర్చించు సంగతులను విని తెల్లమొగమువై చుచుందురు. కావున విషయమును గుఱించి బాగుగ నాలోచించి నిశ్చితాభిప్రాయ మేర్పఱచుకొనవలెను.

విషయ విభాగము :— ఆలోచించిన విషయమును కొన్ని ముఖ్యభాగములుగ విభాగించుకొనవలెను. అట్లు విభాగించుకొన్నచో నొక్కొక్క ముఖ్యభాగములోని విషయముల నొకటి లేక రెండు పరిచ్ఛేదములుగా (paragraphs) వ్రాయుటకు వీలగును. అప్పు డంశములు కలగాపులగముగఁ గలిసిపోక యొకదానివెనుక నొకటి క్రమముగ నడిచి రమ్యమగు వ్యాసమేర్పడును. ప్రతివిషయమునకును బ్రవేశకముగాఁ (introduction) కొన్ని వాక్యములను వ్రాయవలెను. పిమ్మట విషయ వస్తువును (body of the composition) గుఱించి కొన్ని పరిచ్ఛేదములు వ్రాయవలెను.తరువాత నుపసంహార (conclusion) వాక్యములతో ముగింపవలెను. ప్రస్తుతము గ్రామ పునర్నిర్మాణమును గుఱించి యొక వ్యాసము వ్రాయ దలచుకొన్నచో దానికి విషయ విభాగ మీక్రింది విధముగ నుండవచ్చును.

1 గ్రామపునర్నిర్మాణమనగా నర్థమేమి? ఆ పద మేవిషయమును సూచించుచున్నది.

2 హిందూదేశమున గ్రామములు హెచ్చుగనున్నవా, పట్టణములు హెచ్చుగనున్నవా? వీనిలో వేనిమీఁద దేశసౌభాగ్య మాధారపడియున్నది.

3 ప్రస్తుతము గ్రామముల స్థితి-ముఖ్యమైన లోపములు. మూఢవిశ్వాసములు; వృత్తినిరుత్సాహము; ఐకమత్యములేకపోవుట; చీటికి మాటికి న్యాయస్థానముల కెక్కుట; ఋణగ్రస్తత; సరియైన వైద్యసహాయమును, ప్రయాణసౌకర్యములును లేకపోవుట; విద్యావిహీనత.

4 పై లోపములను నివారణచేయుటకుఁ బ్రభుత్వము వారును నితరసంఘములవారును నేమేమిపనులు చేయుచున్నారు.. పాఠశాల, గ్రంథాలయము, పంచాయతీ న్యాయస్థానము, సహకార పరపతిసంఘము, పల్లెటూళ్ల వైద్యాలయము.

5 (ఉపసంహారము) ఈవిషయమున మనకర్తవ్యమేమి. మీఁద వివరించినట్లు విషయవిభాగము గావించుకొని యొక్కొక్క యంతర్భాగమును బెంచి వ్రాయవలెను.

శబ్దపరిచయము:—కావ్యమునకును వ్యాసమునకును శబ్దార్థములే శరీరము. కావున శబ్దసామగ్రి యెంత విస్తారముగా నున్న నంత రమ్యముగ రచించుటకు వీలగును. శబ్దసామగ్రి నెక్కువ చేసికొనుటకు బహుగ్రంథపఠనమే సాధనము. యోగ్యమగు

భాషలో రచింపఁబడిన గ్రంథములను విద్యార్థులు విరివిగఁ జదువవలెను గ్రంథపఠనమునం దభిరుచి గలిగించుకొనుటకు మొదట నవలలను జదువుట కారంభింపవలెను.

పూర్వపు గ్రంథములలో వాడఁబడి యిప్పు డంతరించి పోయినట్టిగాని యర్థభేదమును జెందినట్టిగాని పదములను ప్రస్తుతపు వ్యాసములలో వాడరాదు. శబ్దముల వ్యుత్పత్తులనెఱుఁగనిదే వానిని వాడరాదు. 'శంకరుఁడు' అనునది యీశ్వరుని పేర్లలో నొకటియైనను నాశముచేయు సందర్భములలో శంకరుఁ డని వాడఁగూడదు. శం=సుఖమును; కరుఁడు=చేయువాఁడు; అను వ్యుత్పత్తి నెఱిఁగి యుండవలెను.

'కామిని' యనునది స్త్రీకిఁ బర్యాయపదమైనను, గోరికలను వీడి వేదాంతగోష్ఠియందున్న స్త్రీని గుఱించి తెల్పునపు డాశబ్దమును వాడరాదు.

వాక్యనిర్మాణము :—వాక్యములు పరస్పరము సంబంధము గలిగి యుండవలెను. అతిదీర్ఘముగ వాక్యములను నిర్మింపరాదు. అతిదీర్ఘమైన వాక్యములలోఁ బదముల యన్వయము చెడిపోవచ్చును. వాక్యములోఁ గర్తృక్రియా పదములకు సరియైన యన్వయము గుదిరి యుండవలెను. అనఁగాఁ గర్తయే లింగవచనములలోనున్నఁ గ్రియయు నాలింగవచనములలో నుండవలెను. 'ఒక బ్రాహ్మణుఁడు భార్యా పుత్త్రులతో నడవి త్రోవను బోవుచుండిరి' అను వాక్యమునందలి తప్పును గమనింపుఁడు. 'పోవుచుండెను' అనుటసరి. సర్వనామములలోఁ బెక్కురు తప్పుదురు. ఈ క్రింది వాక్యములను జూడుఁడు. 'రామలక్ష్మణు

లరణ్యమున కేగిరి. అతని యెడల లక్ష్మణునికిఁ బ్రేమమెండు. పై వాక్యములో 'నతడు' అను సర్వనామము తప్పుగా వాడఁబడినదిగదా? ఒక వాక్యములోఁ గర్తయగు సర్వనామము దనముందు వాక్యములోని కర్తృపదముయొక్క లింగవచన విభక్తులను గలిగి యుండును. కొందఱు విభక్తుల యుపయోగముల నెఱుఁగక 'దీనిని గీర్వాణభాషలో శూద్రకమహారాజుచే వ్రాయఁబడెను', 'ఇంగ్లాండుదేశమునుబట్టి మనకు బాగుగఁ దెలియదు' మొదలైన వాక్యములను వ్రాయుదురు.

శైలి :— విషయమునకుఁ దగిన శైలిలో వ్రాయవలెను.. శృంగార విషయములను వర్ణించునపుడు మృదువైన శైలిలో లలితమైన పదములతో వ్రాయవలెను. యుద్ధాదులను గుఱించి వ్రాయునపుడు కర్కశమైన పదముల నుపయోగింపవచ్చును. హెచ్చుతగ్గులు లేకుండ రచనయంతయు నొకే శైలిలో వ్రాయవలెనుగాని యొకచోట దీర్ఘసమాసములును వానివెంటనే మిక్కిలి తేలికయైన పదములను వ్రాయరాదు. సందర్భమునకుఁ దగిన యభిప్రాయములను హృదయాకర్షకములగు చక్కని పదములతో వ్రాయవలెను గాని యాడంబరముకొఱకు గూఢార్థపదములను గర్కశ పదములను వాడరాదు. చక్కని శైలి, గ్రంథపఠనము మూలమునను, యోగ్యములైన వార్తాపత్రికలను జదువుటవలనను నేర్పడును.

లోకోక్తులు :— మనదేశములోఁ బూర్వుల సూక్తుల యెడ నాదరముమెండు. అవి గొప్ప యభిప్రాయమును గలిగి కుపమైనవై యొప్పుచుండును. కావున సందర్భము ననుసరించి

వ్యాసములయందు వానిని వాడినచో బంగరునందు రత్నముల నతికినట్లందముగా నుండును. ఆర్యవాక్యములను, బద్యభాగము లను నిట్లే యుపయోగింపవచ్చును.

నిర్దుష్టమై హృదయాకర్షకమైన భాష:—

వర్ణక్రమమునందును, శబ్దములందును, సంధులయందును సమాసములలోను దప్పులున్నచో నెంతవ్రాసినను నేమియుఁ బ్రయోజనముండదు. కావున నీ గ్రంథమున దోష నిరాకరణ ప్రకరణమునఁ దెలుపఁబడిన విషయములను విద్యార్థులు బాగుగ గమనింతురుగాక.

గ్రామ్యభాషను వ్యాసములలో వాడరాదు. అన్య భాషాపదముల నుపయోగింపరాదు. కొందఱు తెలియక టైము, రోడ్డు, ఐదురెట్లు, మొదటిదఫా, సుమారు, అసలు, ఖర్చు, జాబు, రోజు, ద్వారా, యావత్తు, సిఫారసు మొదలైన యన్యభాషాపదములను సంకోచింపక వాడుచుందురు. భాష నభ్యసించుటకు వ్యాసములను వ్రాయుసందర్భమున నిట్టి యన్యభాషాపదములను వ్రాయరాదు. ఎక్కడనైనను వ్రాయక తీరనిచో నట్టిపదముల నుద్ధరణచిహ్నములతో (" ") వ్రాయవలెను. శబ్దపునరుక్తి వ్యాసముయొక్క యందమును జెడఁగొట్టును. కొందఱు 'అప్పుడు', 'ఎందుకనగా' మొదలైన పదములను బలుమఱు వాడి వ్యాసము నందవికారము గావింతురు. సాధ్యమైనంతవఱకు నొకమాఱు వాడిన పదమును మరల వాడకుండ వ్రాయవలెను. అట్టియెడఁ బర్యాయ పదముల నెఱిఁగియుండ

వలెను. కొందఱు 'ఆయొక్క', 'యొక్క' యను పదములను దఱుచుగ వాడుచుందురు, 'ఆయొక్క' యను పదము నెంత మాత్రమును వాడరాదు. 'యొక్క' యను పదము నత్యవసరమైనచోట్ల మాత్రమే యుపయోగింపనగును.

సంగ్రహము, స్పష్టత్వము :— వ్రాయదలఁచిన విషయమును సాధ్యమైనంతవఱకు క్లుప్తము చేసి వ్రాయవలెను. అట్లు చేసినచో ముఖ్యాభిప్రాయములుమాత్రమే సంగ్రహింపఁబడును. అతివిస్తరముగ వ్రాసినచోఁ దప్పు లెక్కువరావచ్చును. అంతియెగాక శబ్దభావ పునరుక్తులు సంభవించును. క్లుప్తముగా వ్రాయవలె నన్నంతమాత్రమున స్పష్టత్వ మెంతమాత్రమును జెడరాదు. సందిగ్ధార్థముగాని, దూరాన్వయముగాని లేక వాక్యము లన్నియు స్పష్టమైన భావములనిచ్చునవిగా నుండవలెను. కొందఱు సరియైనభావములు స్ఫురింపమిచే వ్రాసిన భావములనే మరలవ్రాయుచునెట్లో పుటలను నింపుదురు. అట్టి వ్రాఁతలు నిరర్థకములు గాన ముందుగనే తగినన్ని భావములను సేకరించి వానిని సంగ్రహముగాను స్పష్టముగాను వ్రాయఁబూనవలెను.

ఈదిగువ వ్యాసములను వానివానివిషయ విభాగములనుబట్టి పెంచివ్రాయుఁడు.

1. వార్తాపత్రికా పఠనము.

1 మనుష్యస్వభావము. సంఘజీవనము. పరస్పర సహకారము.

2 పూర్వము వార్తలుపంపెడి విధము. వార్తలు తక్కువగా నుండుట.

3 వివిధమైన యంత్రములు కనిపెట్టఁబడుటచేఁ బ్రాపంచిక సంబంధ మెక్కువగుట. లెక్కలేనివార్త లతిశీఘ్రముగఁ బోవలసిన యావశ్యకత.

4 పత్రికలెట్లు బయలుదేరినవి ? పత్రికలకు వార్తలువచ్చు విధము. అనేక భాషలలో వివిధమైనపత్రికలు.

5 పత్రికలవలన లాభములు-ప్రపంచజ్ఞాన మెక్కువగును. రాజకీయ, సాంఘిక, వర్తక, విషయము లెల్లరకును దెలియును. పత్రికలమూలమున రాజ్యములు తాఱుమాఱగును.

6 మనమెట్టి పత్రికల నెట్లు చదువవలెను - పత్రికలు చదివి ప్రజాసేవ యెట్లు చేయఁగలము ?

2, నిరుద్యోగ సమస్య :—

1 నిరుద్యోగసమస్య యన నేమి — ఇది యేదేశములందున్నది ?

2 ఈ సమస్య పూర్వకాలమునందు లేదు. లేకపోవుటకుఁ గారణములు.

3 ప్రస్తుత మీసమస్య యెందుచేఁ గలిగినది? జనసంఖ్య హెచ్చుగుట. వర్తకములో పోటీ—చదువుకొనినవారితరవృత్తులకుఁ బోక యుద్యోగములకొఱకుఁ బ్రాఁకు

లాడుట. ధనాధికు లమితముగ ధనమును గూడఁబెట్టి దానిని దుర్వ్యయము చేయుచుండుట.

4 నిరుద్యోగమువలనఁ గలుగుచున్న యిక్కట్టులు.

5 ఈ దుస్థితిని బోఁగొట్టు సాధనము లెవ్వి ?

3. హరిజనోద్యమము:—

1 హరిజనోద్యమమను పదమున కర్థమేమి. హరిజనులను పే రెవరి కెవరిచేఁ బెట్టఁబడినది. హరిజనులకు మఱి యొక పేరేమి ?

2 హరిజనుల స్థితిగతులు. హిందూసంఘమున వర్ణ విభాగము. అస్పృశ్యతకు హేతువులు.

3 హరిజనుల నుద్ధరింపవలసిన యావశ్యకత.

4 ఈవిషయమునఁ బ్రభుత్వమువారును, గాంధిగారును, కాంగ్రెసువారును, నితరులును నేమిచేయుచున్నారు ?

5 హరిజనులలో విద్య—సంఘోన్నతికొఱకు వారెట్లు పాటుపడుచున్నారు. శాసనసభాసభ్యులగుట—తిరువాన్కూరు సంస్థానములో నస్పృశ్యుల దేవాలయ ప్రవేశము. సనాతనులలోఁ గల్లోలము.

6 ఈ విషయమున మనమేమి చేయవలెను ?

4. విద్యావిధానములో మార్పు :—

1 మానవులకు విద్యయొక్క యావశ్యకత. మనదేశములో విద్యారాహిత్యము, దానిని దొలఁగించుటకుఁ బాఠశాలలు.

2 ప్రస్తుతము పాఠశాలలలోఁ జెప్పఁబడుచున్నవిద్య.
3 చదువుకొనినవారిస్థితి. వృత్తులుచేతకాకపోవుట, నిరుద్యోగము. ఇంగ్లాండు, జర్మనీ, అమెరికా మొదలైన దేశములలోఁ జదువుకొన్నవారిస్థితి యెట్లున్నది?
4 వృత్తి విద్యల యావశ్యకత. వానివలన లాభములు. అక్కడక్కడ బయలుదేరిన వృత్తివిద్యాపాఠశాలలు.
5 నిరుద్యోగము తొలఁగుటకును, దేశము సౌభాగ్యవంతమగుటకును, రాజకీయ స్వాతంత్ర్యములు గలుగుటకును ప్రస్తుత విద్యావిధానము నెట్లు మార్చవలెను?

5 చేతిపనులు :—

1 భగవంతుఁడు మానవుని సృష్టించి వానికిఁ దెలివినిచ్చి వానికిఁ గావలసిన పరికరములను సృష్టించుట. మనుష్యుఁడు దన యక్కఱలకొఱకు చేతిపనులను గల్పించుకొనుట.
2 యంత్రయుగమునకుఁ బూర్వము చేతిపనులు వృద్ధిలో నున్నకాలము. హిందూదేశపు చేతిపనులు.
3 యంత్రములు—చేతిపనులు నశించుట. యంత్రముల మూలమునఁ గలుగుచున్న యుపద్రవము — అనారోగ్యము-మరబియ్యము, యంత్రపుబట్టలు మొదలైన వానివలనఁ గలుగుచున్న నష్టము.
4 చేతిపనులు వృద్ధియగుటచేఁ గల్గు లాభములు. అందఱకును సమానముగాఁ గూడు గుడ్డలు లభించును. ఎక్కువ పెట్టుబడి పెట్టలేనివారి శిల్పశక్తులు వర్ధిల్లును

5 చేతిపనుల యభివృద్ధికిఁ బ్రభుత్వమువారును బ్రజలును జేయవలసిన పనులు.

6. కాలము - దానిసద్వినియోగము:—

1 భగవంతుఁడు మానవుని కొసంగిన వరములలోఁ గాల మొకటి. కాలముయొక్క లక్షణము. కాల మొకరి కొఱకు నిలువదు. గతించిన కాలము.

2 వ్యర్థముగాఁ గాలము పోగొట్టుటవలన నష్టములు. ఈ దేశమున వ్యవసాయదారులును, ధూమశకట ప్రయాణ ములు చేయువారును గాలమును వ్యర్థముచేయు విధము.

3 కాలము వ్యర్థముగాకుండున ట్లనుదిన కార్యక్రమ మును ముందు నిర్ణయించుకొని దాని ననుసరించి పని చేయుట.

4 కాలమును సద్వినియోగము గావించు మహాపురుషుల యుదాహరణములు.

5 కాలము విషయమున మనమెట్టి మెలఁకువలను వహింతము ?

7. ఏదైనను జంతువు, లేక వృక్షమునుగుఱించి :—

1 దానివర్ణనము.

2 దానిపుట్టుక, అదియుండుచోట్లు.

3 దాని కనుకూల పరిస్థితులు. అదియెచ్చట నెట్లు వృద్ధి యగును.

4 దానివలని లాభనష్టములు.

5 ఉపసంహారము.

8. స్త్రీవిద్య :—

1 ఈ పేరువలన మనకుఁ బొడకట్టునదేమి ?

2 స్త్రీలవిద్యవిషయమునఁ బూర్వకాలపు పరిస్థితులు. వేద కాలపు స్త్రీలు. వారిపాండిత్యము.

3 మధ్యకాలపు పరిస్థితులు. స్త్రీ లబలలగుటచే పురుషుల రక్షణలో నుండుట. 'ఘోషా' పద్ధతి.

4 క్రమముగ స్త్రీయొక్క ధర్మములు సంతానమును గాంచుట, ఇల్లు చక్కఁబెట్టుకొనుట మాత్రమే యను పద్ధతి యేర్పడుట.

5 పై స్థితివలన స్త్రీలకుఁ గలుగుచున్న దుస్థితి.

6 స్త్రీవిద్యవిషయమునఁ బ్రస్తుతకాలపు మార్పులు. ఉన్నత విద్యనొందిన స్త్రీలొనరించుచున్న ఘనకార్యములు.

7 ఎట్టివిద్య స్త్రీలకొసఁగినచో వారి కోమలత్వమును గృహిణీత్వమును జెడక వారు చక్కని వీరమాతలై దేశసౌభాగ్యమునకుఁ దోడ్పడఁగలరు ?

9. స్త్రీలస్వత్వములు :—

1 సంఘమునఁ బురుషుల ధర్మములు, స్త్రీలధర్మములు.

2 స్త్రీల శారీరక మానసిక నిర్మాణమునుబట్టి పూర్వము నుండియు వారికి సంఘమునందేర్పడిన స్థితి. స్త్రీ తండ్రి యొక్కయు, భర్తయొక్కయు, పుత్రులయొక్కయు రక్షణ పోషణములలో నుండుట.

3 పాశ్చాత్య సంపర్కమువలనను నాధునిక విద్యవలనను స్త్రీలలోఁ గలిగిన సంచలనము. సమత్వ వాంఛ.

4 ఉన్నతవిద్యనొందిన స్త్రీలును, సంఘసంస్కర్తలును స్త్రీలకొఱకు గావించుచున్న సంస్కరణములు. ఉన్నత విద్య. ప్రౌఢావివాహములు. శాసనసభలలో సభ్యత్వములు-ఉద్యోగములు. ఆస్తివిషయమున స్త్రీలహక్కుల కొఱకుఁ గావింపఁబోవు మార్పులు.

5 ఇట్టిమార్పులవలన లాభనష్టములు.

6 ఉపసంహారము.

10. ప్రయాణములు :—

1 మానవుని సాంఘిక జీవితమునుబట్టి ప్రయాణములు చేయవలసిన యావశ్యకత.

2 ప్రయాణవిషయమునఁ బూర్వకాలపు సాధనములు.

3 ప్రస్తుతకాలపు యంత్రములు. ప్రపంచమునందంతటను రాజకీయ వర్తక విద్యావిషయక సంబంధములు. అత్యవసర ప్రయాణములు.

4 నేఁటికాలపు ప్రయాణ సౌకర్యములు.

5 ప్రయాణములవలని లాభములు — ప్రపంచజ్ఞానము, వర్తకము—విద్య—వినోదము.

6 ప్రయాణములవలని నష్టములు.

7 ప్రయాణము లెట్లు చేయవలెను ?

## 11. స్థానిక స్వపరిపాలనము. (Local self-government)

1 ఆంగ్లేయు లీదేశమును జయించుట. కంపెనీవారు కొంత కాలము పాలించి దేశము నాంగ్లచక్రవర్తుల కొప్పగించుట. దేశీయులకుఁ బరిపాలనావిధానమును నేర్పుటకుఁ గొన్ని రాజ్యవిషయములను ప్రజలు స్వయముగ నడుపున ట్లేర్పాటుచేయుట. దీనికే స్థానికస్వపరి పాలనమని పేరు.

2 ప్రభుత్వపు పరిపాలన, స్థానికస్వపరిపాలన — వీని భేదములను వివరించుట.

3 స్థానిక పరిపాలనా సంస్థలు, వాని నిర్మాణము. జిల్లా బోర్డులు, (మండల స్వపరిపాలన సంఘములు) పురపాలక సంఘములు, గ్రామపంచాయతీలు. ఇవన్నియు గవర్నరునకు లోఁబడి శాసనసభకు బాధ్యుఁడైన యొక మంత్రిచేతిలోనుండును.

4 ఎన్నికలు—సభ్యులు—అధ్యక్షుఁడు. వారివారి విధాయక కృత్యములు.

5 స్థానికసంస్థలకు ధన మెట్లువచ్చును ? ఈ సంస్థలుచేయు పనులు.

6 స్థానికస్వపరిపాలనమువలన లాభనష్టములు.

## 12. బడిసంబంధమైన విహారము. (A school excursion)

1 బడిచదువుయొక్క యుద్దేశము కేవల మక్షరజ్ఞానము గాక విద్యార్థుల శీలమును, లోకజ్ఞానమును వృద్ధి చేయుట— ఎల్లప్పుడును పుస్తకములను మాత్రము చదువుచుంటచేఁ గలుగు నష్టములు.

2 విహారముల యావశ్యకత. ఎట్టివిహారముల నుపాధ్యాయు లేయే కాలములం దెట్లేర్పరుపవలెను.

3 విహారములు కేవలము వినోదముకొఱకుఁగాదు. విద్యార్థులు వివిధాంశములు గమనించి, వానినిగుఱించి ప్రశ్నించి బాగుగఁ జర్చించుట—నూతనాంశములను పుస్తకములో వ్రాసికొనుట.

4 విహారములవలని లాభములు. ఆనందము—స్వేచ్ఛ—సోదరప్రేమ—వస్తుజ్ఞానము—ప్రపంచజ్ఞానము— ఆరోగ్యము.

5 విహారముల విషయమున విద్యార్థుల తల్లిదండ్రులును బాఠశాలాధికారులును నెట్లు తోడ్పడవలెను.

## 13. యుద్ధములు :—

1 మనుష్యులలో వివిధ స్వభావములవా రున్నట్లు దేశములందును వివిధాశయములుగలవి యుండును. మనుష్యులలోఁ గలహములు బయలుదేరునట్లే దేశములకును గలహములు ప్రాప్తించును. దేశముల కలహముల మూలమున యుద్ధములు దటస్థించుట.

2 పూర్వకాలపు యుద్ధములు—ఆకాలపు ఆయుధములు—మనుష్యబలప్రధానములు—

3 ప్రస్తుతపు యంత్రయుగమునందలి యుద్ధములు. వీని వలనఁ గలుగుచున్న వినాశమును వర్ణించుట.

4 ఐరోపా మహాసంగ్రామము, ఈమధ్య ముగిసిన అబిసీనియా యుద్ధము, ఇప్పుడు జరుగుచున్న స్పెయిను దేశపు యుద్ధము, వీనియందు జరిగిన వినాశమును వర్ణించుట.

5 నానారాజ్యసమితి—యుద్ధము మాన్పవలెననెడి ప్రయత్నములు—అవి విఫలమగుచుండుట.

6 యుద్ధములవలని స్వల్పలాభములు—

7 యుద్ధములవలని నష్టములు—వివిధమైన వినాశము. ఎవ్వరికిని ప్రాణములమీద నమ్మకము లేకపోవుట. వర్తకమును, విద్యయు, నాగరికతయు, నశించుట. మనుష్యులు పశుతుల్యులగుట, మత మడుగంటుట మొదలైనవి.

8 భగవంతునికి మన ప్రార్థన.

14. దేహపరిశ్రమ :—

1 మన దేహమొక యంత్రమువంటిది-పోలికలు-పనిచేయుచున్న యంత్రము, పనిచేయని యంత్రము: వానికిఁ గల భేదములు. వీనితోఁ బరిశ్రమచేయు శరీరమును బరిశ్రమచేయని శరీరమును బోల్చుట.

2 దేహపరిశ్రమవలని లాభములు. రక్తశుద్ధి, జీర్ణశక్తి, కండరముల బలము, మనశ్శాంతి ఆనందము. దేహబలముగలవారు తమదేశమును రక్షింపఁగలరు.

3 దేహపరిశ్రమ చేయనివారి స్థితి— ఎల్లపుడును కూర్చుండెడి వర్తకులు-ఎప్పుడును జదివెడి విద్యార్థులు-క్రొవ్వు పెరుఁగుట-బలహీనత-ఎప్పుడును వైద్యులకు దాసులై యుండుట.

4 దేహపరిశ్రమ చేయుటలో నియమములు—ఎట్టిపరిశ్రమ యేయేవేళలలోఁ జేయవలెను? పరిశ్రమానంతరము స్నాన భోజన నియమములు.

15. జీవకారుణ్యము :—

1 భగవంతుని సృష్టి. మానవులకును నితర జీవరాసులకును గల భేదములు. స్వరక్షణాశక్తిలేని యితరజీవులను రక్షించుట మానవుని విధి.

2 మన కొరు లపకారముచేయుట మన మొప్పుకొనము. కాన, నోరులేని జీవరాసులకు మనము హానిచేయరాదు. వానిని నాశముచేయుటవలన నష్టములు.దైవద్రోహము, మానవుని నిర్దాక్షిణ్యత.

3 ఈవిషయమున మతము లేమిచెప్పుచున్నవి? "ఆత్మవత్సర్వభూతాని". బౌద్ధజైనమతములు — క్రైస్తవ మహమ్మదీయ మతములును దీని నామోదించును.

4 ప్రస్తుత మీవిషయమున లోకములో నేమిపని జేరుగు చున్నది? "రెడ్ క్రాస్ సొసైటీ" వారు, జంతువైద్య శాలలు, గోరక్షణ సంఘములు మొదలైనవి.

5 మనకర్తవ్యమేమి ?

16. ధనము, దాని వినియోగము :—

1 లోకములో మానవుని యక్కఱలలో ధనము ప్రధానము. 'ధనమూల మిదం జగత్'—ధనము వలన లోకములో జరుగుచున్న పనులు-ధనము లేనివానిస్థితి.

2 కావున ధనార్జనావశ్యకత—'జరయు మృతియు లేని జనుల ట్లుప్రాజ్ఞుండు,ధనము విద్య గూర్పఁదలఁపవలయు,

3 ధనమును దుర్వినియోగము చేయు నలవాటులు. త్రాగుడు, జూదము మొదలైనవి. ఆదాయముచూచు కొనని వ్యయము—పరస్పర కలహములు—న్యాయ స్థానములకొఱకమితముగ ధనము వ్యయముచేయుట-వివాహాది కార్యములలో మితిమీఱిన వ్యయము.

4 ధనికులు బీదలను బీడించిధనమును బ్రోఁగుచేయరాదు. తమ ధనమును దానధర్మములకు వెచ్చించి యశస్సును గడింపవలెను—'దానము భోగము నాశము, పూని కతో మూఁడు గతులు భువి ధనమునకుఁ; దానము భోగము నెఱుఁగని దీనుని ధనమునకు గతి తృతీయమె పొసఁగున్'.

5 మనము మన ధనము నెట్లు వినియోగింతము? దైవ కార్యములకును, మానవసేవకును నొకపాలు వెచ్చించుట.

17. మద్యపానము :—

1 మానవస్వభావము. దురభ్యాసములలో నిది ఘోరమైనది. మద్యములలో భేదములు. ధనికులు వాడునవి, బీదలు వాడునవి.

2 మద్యము నెందులకు త్రాగుదురు. త్రాగువారు చెప్పు హేతువులు. ఈ దేశములో మాలలు మొదలైనవారు కల్లు త్రాగినచో నెక్కువపని చేయఁగలమని భ్రమపడుట—మద్యము ప్రాణాధార పదార్థముకాదు.

3 మద్యపానమువలన నష్టములు—ధననాశము. సంసారము దుర్భరస్థితిలోఁబడుట—సంఘములో హైన్యము—మెదడును నరములును జెడుట—జీర్ణశక్తి తగ్గుట.

4 మద్యపానము మాన్పుటకుఁ బ్రయత్నములు. పూర్వకాలమున శుక్రాచార్యులు మద్యపానమును శపించుట—బాబరు చక్రవర్తి మద్యమును మానునట్లు ప్రమాణముచేయుట. మనదేశములో మద్యపాన నిరసన సంఘములు—అమెరికాలో మద్యపాన నిషేధము.

5 మద్యపానమును బూర్తిగ మాన్పవలెనననఁ బ్రభుత్వము వారే పూనుకొనవలెను. రాజ్యమున కాదాయము తగ్గునన్న భయముచే వారు పూర్తిగఁ బూనుకొనుటకు వీలులేకున్నది. మనమీ విషయమునఁ జేయఁదగినపని.

18. ఋతువర్ణనము :— వేసవికాలము.

1 భూభ్రమణముచే ఋతువులేర్పడుట — వేసవికాలము ఏప్రియల్ నెలనుండి జూలై నెలవఱకు—గ్రీష్మఋతువు.

2 ఈకాలపులక్షణము-గొప్ప వేఁడిమి-నీరులభింపకపోవుట-పంటపొలములు వట్టివిగానుండుట. ఈకాలములోని యిక్కట్టులు—ఎండదెబ్బ—ఇండ్లుకాలుట.

3 ఈకాలమున లభించునవి—వివిధములైన పండ్లు—పనస పండ్లు, మామిడిపండ్లు—అచ్చటచ్చట వసంతపూజలు చేసి పండ్లు, వడపప్పు, విసనకఱ్ఱలు మొదలైనవి పంచి పెట్టుదురు.

4 ఈకాలము నెవరెట్లుగడుపుదురు? ధనికులు శీతల ప్రదేశములకుఁ బోవుదురు — సామాన్యు లిండ్లలోను జెట్లనీడలందును శ్రమపడుదురు. వ్యవసాయదారులు పొలముల కెరువులు పోయుదురు.

5 ఎల్లరును వర్షాగమమును గోరుచుందురు.

19. ఆటలు :—

1 వినోదముల యావశ్యకత—పిల్లలకును యువకులకును నాటలయందుండు నభిరుచి.

2 పూర్వకాలపు ఆటలు. చెడుగుడు, ఉప్పుపట్టీలు, కుండ బంతియాట, కోకుఆట మొదలైనవి.

3 నేటియాటలు—పాశ్చాత్య సంపర్కము. పాఠశాలలలో నాటల ప్రాముఖ్యత— 'ఫుట్ బాల్' 'క్రికెట్టు' 'టెన్నీసు' మొదలైనవి. పోటీయాటలు-ఆటలలో ప్రపంచవిఖ్యాత పురుషు లేర్పడుట. వార్తాపత్రికలలోఁ బ్రకటనములు.

4 ప్రస్తుతపు ఆటలవలన లాభములు. ఆరోగ్యము, చుఱుకుఁదనము, ఆనందము, సహనశీలము, విశ్వమానవ సౌభ్రాత్రము, యశస్సు.

5 విద్యార్థు లనుదినమును గొంతకాల మాటలాడవలెను. ఈవిషయమునఁ దల్లిదండ్రులును, పాఠశాలాధికారులును, ప్రభుత్వమువారును జేయవలసిన యేర్పాటులు.

20. ఏదైన పండుగును గుఱించి :—

1 ఆపండు గేమతమువారికి ముఖ్యము? అది జనసామాన్యముచే నాచరింపఁబడునా? ఆపండు గేమాసమున వచ్చును?

2 ఆపండు గెందుచే నేర్పరుపఁబడినది? దానికి సంబంధించిన పౌరాణికాది గాథలు.

3 ఆపండుగు నాచరించు విధానము. పూర్వ ప్రస్తుతాచారములు. ఈ సంవత్సర మా పండుగను మీ రెట్లు జరిపిరి?

4 ఈ పండుగువలన మనము నేర్చుకొని జ్ఞప్తియందుంచుకొనవలసిన విషయములు.

21. తృప్తి :—

1 దైవసృష్టిలో నితర జీవరాసులకంటె మానవుని యాధిక్యము. మానవుని గుణములు. తృప్తి యొక యుత్తమ గుణము.

2 తృప్తి లేకపోవుటచేఁ గలుగుచున్న కల్లోలము— దొంగతనములు, అన్యాయములు, కలహములు, హత్యలు, యుద్ధములు.

3 తృప్తియుండుటచే లాభములు—హృదయానందము —నిరాడంబరము—ఇతరులను బీడింపకుండుట — దైవపరుఁడగుట. తృప్తిగల నిర్ధనుఁడు, తృప్తిలేని ధనికునికంటె నధికుఁడు.

4 ఈగుణమునఁ బ్రసిద్ధికెక్కిన మహాత్ముల యుదాహరణములు. (లేక యొక కథవ్రాయవచ్చును)

5 ఈవిషయమున మన యనుభవములు. మన కర్తవ్యము.

22. గ్రంథాలయములు :—

1 విద్యవలన మానవునిలోఁ గలుగు పరివర్తనము. విద్యావ్యాప్తి— పాఠశాలలు చేయలేని పనికొఱకు గ్రంథాలయముల యావశ్యకత.

2 వేదకాలమున గ్రంథవిషయములన్నియు మనుష్యులకుఁ గంఠస్థములై యుండుట—కాలక్రమమున వ్రాఁత యేర్పడుట— తాటాకుల పుస్తకములు. ప్రాచీనవిద్యాపీఠములలో గ్రంథాలయము లేర్పడుట. రాజపోషణము.

3 ప్రస్తుతగ్రంథాలయములు. ప్రభుత్వసహకారము గ్రంథాలయ స్థాపకులు ధనమును గ్రంథములను సేకరించుట—గ్రంథాలయమునడిపించు విధము. సంచారగ్రంథాలయములు—బరోడా మొదలగు సంస్థానములలో జరుగుచున్న పని.

4 గ్రంథాలయముల యుపయోగములు.

5 గ్రంథాలయములకు మన మెట్లుతోడ్పడఁగలము ? వాని వలన మన మెట్లు లాభముల నొందుదుము!

# IV

# భాషాంతరీకరణము.

జీవభాషలన్నియుఁ బలువిధముల వృద్ధినొందుచుండును. ప్రతిభాశాలులు కావ్యనాటకాది గ్రంథములను గల్పించి భాషామాత నారాధింతురు. కథకులు సొంపుగులుకు ముద్దు పలుకులచేఁ గథలను రచించి భాషాదేవి సౌభాగ్యమునకు మెఱుఁగు వెట్టుదురు. పండితప్రకాండు లన్యభాషలందున్న గ్రంథరత్నములను దమ మాతృభాషలోనికిఁ బరివర్తనము గావించి విజ్ఞానమును వెదచల్లుదురు. నన్నయాది కవులు సంస్కృతభాషనుండి పెక్కు గ్రంథముల నాంధ్రీకరించిరి. నేఁటి యాంధ్రభాషయందు హిందీ, ఆంగ్ల, పారశీకాది భాషలనుండి పరివర్తింపఁబడిన గ్రంథములును బెక్కులు గలవు. ప్రపంచమం దంతటను వ్యాప్తమై విరాజిల్లు నాంగ్లభాషతోడి సంపర్కము మన భాగ్యవశముననే గలిగినది. ఆంగ్లమున వివిధశాస్త్రము లందున్న గ్రంథము లనేకము లాంధ్రములోనికి మార్చఁబడు చున్నవి. లౌకిక వ్యవహారమునందుఁగూడ భాషాంతరీకరణ మత్యవసరమగుచున్నది. కావున విద్యార్థు లీవిషయమును బాగుగ నభ్యసించినచో మంచి భాషాసేవ చేసినవారగుదురు.

పాఠశాలలందలి విద్యార్థు లీవిషయము పట్లఁ దగినంత శ్రద్ధయు నోపికయు లేక యాంగ్లభాషయందున్న వాక్యముల నున్నవాని నున్నట్లుగఁ దెనిఁగించి యాతెనుఁగు మన యాంధ్ర

భాషాసంప్రదాయమునకుఁ దగియున్నదా లేదా యని యాలోచింపక చాల వ్యర్థులగుచున్నారు. కావున భాషాంతరీ కరణమునందుఁ దోడ్పడుట కీదిగువను గొన్ని హితోక్తులను వ్రాయఁబూనితిమి.

1 భాషాంతరీకరింపవలసిన విషయమంతయు నొక మాఱు చదివి, పిమ్మట నందలి యొక్కొక్క పరిచ్ఛేదము (paragraph) ను జదివి యవగాహనము చేసికొన్నచో వ్రాయు నప్పు డభిప్రాయములు తబ్బిబ్బు గాకుండును. అట్లుగాక యేవాక్యమున కావాక్యమును బరివర్తింపఁ బూనినచో వాక్యముల సందర్భము గుదురక విషయమంతయుఁ జెడిపోవును.

2 ఆంగ్లభాషయు నాంధ్రభాషయు వేఱువేఱు భాషా కుటుంబములనుండి యుత్పన్నమైనవి. కావున నాంగ్లభాష లోని వాక్యముయొక్క నిర్మాణపద్ధతికిని నాంధ్రవాక్య నిర్మాణపద్ధతికిని జాల భేదమున్నది. అందుచే నాంగ్లవాక్యము లోని శబ్దముల క్రమమును బట్టికాని, వాక్యభాగముల (phrases and clauses) క్రమమును బట్టికాని పరివర్తింప మొదలిడినచో నట్టి పరివర్తనము సహజమైన తెనుఁగువలెఁ దోఁపదు. ఆంగ్లవాక్యమును మనస్సులోఁ జదువుకొని యందలి యభిప్రాయముల నన్నింటిని నాంధ్రవాక్యరచనా పద్ధతిని వ్రాయవలెను. వ్రాసిన విషయము భాషాంతరీకరణమువలెఁ దోఁపక సహజమైన తెనుఁగువలె నున్నచో నట్టిది జయప్రదముగా నుండును.

2 ఆంధ్రమునందు మహావాక్యములు వ్రాయుపద్ధతి యున్నను నా వాక్యము లాంగ్లభాషలోని మహావాక్యముల (complex aud compound sentences)వలెనుండవు. ఆంగ్ల వాక్యములోని యుపవాక్యములను (subordinate clauses) దెనుగున నసమాపకక్రియల లేక విశేషణముల సహాయమున వ్రాయవలెను.

ఉదా :—This is the house in which I live= ఇది నేను నివసించు నిల్లు.

When I heared the news, I said like this= నేనాసమాచారమును విని యిట్లంటిని.

He often wept when other methods to carry his point failed=తన యాశయమును గొనసాగించుకొను టలో నితర సాధనములన్నియు నిరర్థకము లైనప్పు డతఁడు తఱుచేడ్చెడివాఁడు.

I followed the course which you recommended =మీరు మంచిదని చెప్పినపద్ధతిని నేనవలంబించితిని.

4 ఉపవాక్యములతోఁగూడి దీర్ఘమైన యొక యాంగ్ల వాక్యమును రెండు మూఁడు చిన్న వాక్యములుగఁ దెనుఁగున వ్రాయుటలోఁ దప్పేమియు లేదు.

ఉదా :— My father died a few weeks after my birth and I must have been twelve years old ere I knew that a mother was indispensable to every child. =నేనుపుట్టిన కొద్దివారములకే నాతండ్రి చనిపోయెను.

ప్రతిబాలునికిని దల్లి యుండితీరవలెనను సంగతి బోధపడునప్పటికి నాకుఁ బండ్రెండేండ్లయీడు వచ్చియుండును.

There was formerly an aged fisherman who was so poor that he could barely obtain food for himself, his wife and three children only, of which his family consisted.

పూర్వమొక ముసలి జాలరివాఁడుండెను. అతఁడు కడు బీదవాఁడు. వాని కుటుంబము వానిభార్యయు ముగ్గురు పిల్లలును మాత్రమే. వారి కాహారము సంపాదించుట వానికిఁ గష్టసాధ్యముగా నుండెను.

5 ఆంగ్లవాక్యములలోనుండు 'and' అను సముచ్చయమును 'మఱియు' అను పదముగా భాషాంతరీకరించుట బాగుగనుండదు. తఱుచాపదమును విడిచిపెట్టినను దప్పులేదు.

ఉదా :—Ask and you will get అడిగినచో నీకది లభించును.

In the Arctic region Humans and dogs eat exactly the same things but the dogs consume for more than the natives= శీతలమండలములో మనుష్యులును గుక్కలును నొకేవిధమైన పదార్థములను దినుదురు. కాని యచ్చటిమనుష్యులకంటెఁ గుక్కలు చాల నెక్కువగాఁదినును.

I am of definite opinion that the fault is ours and not his = తప్పు మనదేగాని యతనిదిగాదని నా దృఢమైన యభిప్రాయము.

6 ఆంగ్లమునను సంస్కృతమునను గూడ వాక్యములు కర్మణ్యర్థకమునందు (passive voice) వ్రాయుచుందురు. కాని తెలుఁగునఁ గర్మణ్యర్థక మతి యరుదుగ వాడఁబడును. ఆంగ్లమునఁ గర్మణ్యర్థకములోనున్న వాక్యములను రమ్యతను బట్టి తెనుఁగునఁ గర్త్రర్థకములో వ్రాయవచ్చును.

ఉదా :—The dogs, which had been brought with us from Greenland, still had full sets of teeth and we were asked by the natives to dull them, to prevent their eating the sealskin lines with which they were kept tied up.

మేము మావెంట 'గ్రీన్‌లాండు' నుండి తెచ్చినకుక్కల కింకను బూర్తియైన పండ్లవరుసలుండెను. ఆ కుక్కలను గట్టియుంచిన సీలు చర్మపుఁ ద్రాళ్ళ నవి తినివేయకుండునట్లు వాని దంతములను రాచి మొద్దుబఱచుఁడని యా దేశస్థులు మాతోననిరి.

7 'Little' అను పదమును దెనిఁగించు విధమును గమనింపుఁడు. He little knew that such a calamity would befall him=తన కట్టియాపద దటస్థించునని యాతని కించుకయుఁ దెలియదు.

8 ఎదురుగ మాట్లాడుచున్నట్లు దెల్పు వాక్యములను దెనిఁగించు సందర్భములో వాక్యము మధ్యనుండు ప్రథమ పురుషక్రియను వాక్యము మొదటికిఁగాని చివరకుఁగాని జరుపవలెను.

ఉదా:—"I am sure, sir," said he to the Sultan, "I ought to get up to receive you and show you all possible respect, but a most powerful reason prevents me"—అతఁడు సుల్తానుతో నిట్లు మనవిచేసికొనెను. "అయ్యా, నేనులేచి మీకాతిథ్యమిచ్చి చూపఁదగిన గౌరవ మంతయు మీయెడలఁ జూప వలెనని నాకు నిశ్చయముగఁ దెలియును. కాని యొక బలమైన కారణము నన్ను నిరోధించు చున్నది."

" Alas, my lord "! answered the youth, " can I be otherwise than afflicted, or can these eyes ever cease from shedding tears?"

అప్పుడు యువకుఁడు " అయ్యో ప్రభూ! నాకాపదలు రాకతప్పునా, ఈ నేత్రము లెన్నఁడైన బాష్పములు విడవ కుండునా ? " యని ప్రత్యుత్తరమిడెను.

9 జాతీయము ( idiom ) నెఱిఁగియుండి భాషాంత రీకరింపవలెను. చాలమంది జాతీయమైన శైలిస్ఫురణకు రాక చాల రోఁతగ వ్రాయుచుందురు.

'He did good justice to the table' అన్నవాక్య మును 'అతఁడు బల్లకు బాగుగ న్యాయము చేసినాఁడు' అని తెనిఁగించిన నెంత హాస్యాస్పదముగ నుండును ! 'అతఁడు తృప్తిగ భుజించినాఁడు' అని వ్రాసినచోఁ జక్కగ నుండును గదా ! ఇట్టివి పెక్కులుగలవు.

ఉదా :— The more he thought of it, the more he wept= అతఁడు దానినిగుఱించి తలంచినకొలఁదియు నాతని యేడ్పెక్కువాయెను.

It is high time that we should start. మనము శీఘ్రముగ బయలుదేరవలెను. (లేక) మనము బయలుదేరుటకిఁక నెంతమాత్రమును నాలస్యము చేయరాదు.

He is addicted to gambling = వాఁడు జూదమునకు మరగినాఁడు.

The whole affair is at sixes and sevens= వ్యవహారమంతయు గందరగోళముగా నున్నది. (లేక) చిందరవందఱగ నున్నది.

He was beside himself with rage=అఁతడు కోపముచే నొడలు తెలియకుండెను.

The meeting broke up in the evening. సభ సాయంకాలమున ముగిసినది.

What is the use of building castles in the air వట్టి గొంతెమ్మకోరికలవలన లాభమేమి.

If you have patience, every thing will come round =నీకుఁ గొంచె మోర్పున్నచో నంతయుఁ జక్కఁబడును.

If the master is unawares, the servants throw dust in his eyes =యజమాని యజాగ్రత్తగ నున్నచో, సేవకులు వాని కళ్ళలోఁ గారముగొట్టి మోసగింతురు.

We should not make faces at those who are in affliction=ఆపదలో నున్నవారిని జూచి మనము వెక్కిరింపరాదు.

He fell a victim to cholera=అతఁడు కలరావ్యాధి నోటఁబడినాఁడు.

In the Abyssinian war, Italy came off with flying colours=అబిసీనియా యుద్ధములోఁ నిటలీ గొప్ప విజయముగాంచినది.

I have a hand in this affair—నా కీవ్యవహారములోఁ గొంత జోక్యమున్నది.

He took to his heels when the enemy pursued him=శత్రువులు తరుముకొని రాఁగా వాఁడు కాలికి బుద్ధిచెప్పినాఁడు (పిక్క-బలము చూపినాఁడు).

As I thrust my nose into this affair, the whole charge lay at my door=ఈవ్యవహారములో నేను కలుగఁ జేసికొనుటచే నేరమంతయు నామీఁదఁబడినది .

10 ఆంగ్లములోనున్న సామెతలు మొదలగువానికి భావమునుబట్టి సరిగా నుండెడు తెలుఁగు సామెతలుగాని వాక్యములుగాని యున్నచో వానిని వ్రాయవచ్చును. లేదా అర్థము చెడకుండునట్లు వాక్యములు గల్పింపవచ్చును.

ఉదా:—To carry coals to New castle=కమ్మర వీధిని సూఁదులమ్ముట.

To make a mountain of a molehill=కోఁతి పుఁడు బ్రహ్మరాక్షసి చేయుట.

A day after the fair=గతజలసేతుబంధనము.

మఱికొన్ని వాక్యముల భాషాంతరీకరణము :—

Your argument does not hold water.
నీవాదము బలమైనదికాదు.

In the teeth of opposition, he committed such an act. అందఱును వద్దనుచున్నను నతఁడట్టిపనిని చేసెను.

Do not take my words to heart.
నామాటలచే నొచ్చుకొనవద్దు.

The thief was caught red handed.
దొంగ దొంగతనము చేయుచుండఁగనే పట్టువడెను.

I cannot put up with your behaviour.
నీ ప్రవర్తనను నేను సహింపఁజాలను.

He put a question to feel the pulse of the audience. సభికుల భావమును దెలిసికొనుట కతఁడొక ప్రశ్న వేసెను.

You must have presence of mind.
నీకు సమయస్ఫూర్తి యుండవలెను.

You must not give room to suspicion.
నీవనుమానమునకు చోటీయరాదు.

He is at the mercy of his officer.
ఆతఁడు తన యధికారి దయ నెదురుచూచుచున్నాఁడు.

The long and short of it is, that he failed.
పెక్కుమాటలెందుకు. అతఁడోడిపోయినాఁడు.

I feel quite at home in this affair.
ఈ విషయము నాకు బాగుగఁ దెలియును.

For all the world, I cannot take up this responsibility. నేను ఫ్రూచీ యెంతమాత్రమును వహింపఁ జాలను.

When the British soldiers attacked, the Burmese showed the white father.
బ్రిటీషు సైనికులు ముట్టడించినపుడు బర్మీయులు వెను కాడిరి (లేక) పిరికితనము చూపిరి.

You must always keep company with good people. నీవెప్పుడును మంచివారితో సహవాసము చేయవలెను.

The patient made a clean breast of his sins, when he feared death.
చనిపోవుదునని భయపడినప్పుడు రోగి తన పాపముల నన్నిటి నొప్పుకొనెను.

Why do you beat about the bush, instead of giving a direct answer.
తిన్నగా జవాబు చెప్పక యట్లు త్రిప్పిత్రిప్పి చెప్పుదు వేమి?

He has no axe to grind.
అతఁడు స్వార్థపరుఁడు కాఁడు.

You must put your statement in black and white. నీవు చెప్పునది వ్రాతమూలకముగా నుండ వలెను.

Distance lends enchantment to the view= దూరపు కొండలు నునుపు.

Suspicion haunts the guilty mind= అనుమానము పెనుభూతము.

Time and tide wait for no man=అయ్యవచ్చెడి దాఁక అమావాస్య యాఁగునా ?

### భాషాంతరీకరణాభ్యాసములు :—

1. The autobiography of Henry M. Stanley:–

It took me some time to learn the unimportance of tears in a work house. James Francis, the one-headed school master, into whose sterm grasp I had been resigned, was hardened by misfortune and brutal of temper–not a man to understand childish griefs. Nor did he try. In school the slightest error would be followed by a stinging blow from the ruler and a series of errors brought a vindictive scourging. Day after day, little wretches would be flung down on the stone floor in writhing heaps or stood with blinking eyes and humped backs, to receive the ruler or a ruffianly kick. Our tasks included sweeping the play-ground with brooms more suited to giants than little children, hoeing the frost bound

ground and committing whole pages to memory during the evening.

హెన్రీ. యమ్. స్టాన్లీగారి స్వీయచరిత్ర :—

కర్మాగారపుబడిలోఁ జేరినవాఁడు కన్నీళ్ళుగార్చిన నేమియుఁ బ్రయోజనము లేదని కొన్నాళ్లకుఁగాని నాకుఁ దెలియలేదు. నేను నిరంకుశుఁడగు జేమ్సుఫ్రాన్సిస్ అను నుపాధ్యాయుని కఠినపుఁ జేతులలోఁ జిక్కితిని. అతఁడు తనయాపదల వలన మొద్దుబాఱినవాఁడు. స్వభావమున మోటువాఁడు. చిన్న పిల్లల బాధల నెఱుఁగఁగలవాఁడు కాఁడు. వానిని దెలిసికొనన తఁడు ప్రయత్నింపనులేదు. బడిలో నేమాత్రము చిన్న తప్పు జరిగినను వీపు వాఁచునట్లుగ రూళ్ళకఱ్ఱదెబ్బలు సిద్ధమే. వరుసగాఁ గొన్నితప్పులు జరిగినచో వానికి ఫలితము కసితీఱఁ జావుదెబ్బలే. పాపము ప్రతిదినమును జిన్నకుఱ్ఱలు ఱాతినేలమీఁద విసరివేయఁబడి గుట్టలుగాఁ బడి గిజగిజ కొట్టుకొను చుందురు, లేక బెదరుచూపులతో నిలిచి వీపులువాఁచి రూళ్ళకఱ్ఱ దెబ్బలో మోటుతాఁపులో తినుటకు సిద్ధముగా నుందురు. చిన్నపిల్లలు చేతఁబట్ట శక్యముగాక పెద్ద మోటుమనుష్యులకుఁ దగిన చీపుళ్ళతో నాటస్థలమునంతను దుడుచుటయును, మంచుతోఁ గప్పఁబడిన స్థలమును బాఱతోఁ జెక్కుటయును, సాయంకాలములందు పుస్తకములలోఁ బుటలకుఁ బుటలు కంఠపాఠము చేయుటయు ననునవి మా పనులు.

2. In May 1856, an event occurred which changed my life. A new table had been ordered and some useless urchin had dotted it. Francis seized a birch and striding furiously up to the first class, demanded to know the culprit. No one knew, and we all answered accordingly. — "Very well, then," said he, "The entire class will be flogged. Unbutton".

He commenced at the foot of the class and there was the usual yelling and writhing and tears. But I had by now become the fore most student in school and had unconsciouly acquired a sense of dignity and as my turn approached, I felt myself hardening for resistance.

"How is this?" he cried savagely, "Not ready yet? Strip, this minute."

"Never again" I shouted marvelling at my audacity.

1856 సంవత్సరము మేయి నెలలో నొక విషయము జరిగినది. అది నాజీవితమునంతను మార్చివేసినది. ఒక క్రొత్త బల్ల చేయుఁడని మాకేర్పరచిరి. ఎవఁడో పనికిమాలిన కుఱ్ఱ వాఁడొకఁడు దానిమీఁద మరకలు వేసిపోయెను. ఫ్రాన్సిసు (ఉపాధ్యాయుఁడు) ఒక చెట్టుకొమ్మను జేతఁబట్టుకొని మండి

పడుచు మొదటి తరగతి దగ్గరకు నడచివచ్చి, దోషిని జెప్పఁడని నిర్బంధించెను. ఎవ్వరికిని దెలియదు గాన మేమందఱమును నెఱుఁగమని చెప్పితిమి.

"అట్లైన సరియే, తరగతియందఱును దెబ్బలుతినవలెను. చొక్కాలు విప్పుఁడు" అని యాతఁడాజ్ఞ యిచ్చెను.

అతఁడు తరగతిలో నడుగునుండి కొట్ట మొదలుపెట్టెను. ఎప్పటి యఱపులును, గిజగిజలాడుటలును, నేడ్పులును బ్రారంభమాయెను. కాని నేనిప్పటికిఁ దరగతిలోఁ బ్రముఖుఁడనై యుంటిని. ఎట్లో నేనెఱుఁగను గాని, నాహృదయములో నాత్మగౌరవపుభావము పొడకట్టినది. నావంతువచ్చునప్పటికి నెదిరించుటకుఁ దగిన స్థైర్యము చేకూరినట్లు నాకుఁ దోఁచినది. అంతట నాతఁడు "ఇదియేమి, ఇంతవఱకు సిద్ధముకాలేదా? ఈ క్షణములో చొక్కా విప్పుము" అని క్రూరముగ గర్జించెను.

అంతట నేను "ఇకెన్నఁడును చొక్కావిప్పను" అని యఱచి నాసాహసమునకు నేనే వెఱఁగుపడితిని.

సూచన :—భాషాంతరీకరణమునం దభ్యాసము కొఱకు గ్రంథభాగముల నీహస్తమునఁ జేర్చుటచే వాని నవీనతయును నాకర్షణశక్తియును దగ్గించినవార మగుదు మను సందేహముచే వానినిటఁ జేర్చలేదు.

# V

# అభ్యాసములకుఁ బ్రత్యుత్తరములు.

### 1-వ అభ్యాసము.

1 అవలంబించు, 2 భేదము, 3 విద్యాగంధము, 4 ధిక్కరింప 5 శపథము. 6 సమర్థుల. 7 గార్హస్థ్యము, 8 నిర్బంధించి, 9 భాగ్యము, 10 శ్లాఘమును.

### 2-వ అభ్యాసము.

1 ఆస్వాదింపఁ, 2 శ్మశానము, 3 శబ్దము, 4 ఆలస్యము, 5 శుశ్రూష, 6 శాశ్వత, 7 శృంగారము, 8 శ్రుతు, స్మృతు, 9 శిరస్సు 10 శాసనము.

### 3-వ అభ్యాసము.

1 యజ్ఞము, 2 చికిత్స, 3 వసిష్ఠుఁడు, 4 ప్రతిజ్ఞ, 5 దారిద్ర్యము, 6 సృష్టి, 7 సన్న్యాసు, 8 షష్టి, 9 పతివ్రత, 10 ప్రాతఃకాలము, స్తుతింప, 11 కృత్యము.

### 4-వ అభ్యాసము.

1 నీవా యిట్లంటివి, 2 వెంటనే యరిగెను, 3 మీ యూరు, 4 నా యారోగ్యము, 5 ఎట్టెట్టా యని, 6 నీవె యిట్లనిన, 7 ఏ వెండ, 8 ఎందే యిక్కట్టులు, ప్రాప్తించునో

యెవ్వ, 9 వంతుఁడై యూరినుండి, 10 ఔటఁలో యను, 11 నీవెవఁడవో యెఱుఁగను, 12 ఎప్పుడో యొకప్పుడు, 13 ఏ యే దేశము.

5-వ అభ్యాసము.

1 మీయూరేది, 2, నీయొద్దనున్న, 3 ఆయుత్తరము, 4 ఇతఁడేనాయని, 5 అతఁడో యితఁడో యెవఁడు.

6-వ అభ్యాసము.

1 ఇట్లగుట, 2 అతఁడేగెను, 3 నీవెందేగితివి, 4 వృత్తమంతయు, 5 ఎప్పుడేది, 6 అల్పులధికులను, 7 దేవుఁడుండని, 8 నిర్ణయము ననుసరింప.

7-వ అభ్యాసము.

1 మీదేశమేది, 2 నీవేమంటివి. 3 వానితో నిట్లంటిని, 4 పాపమీతని, 5 ఎందఱేమన్నను, 6 తగవెఱుఁగని.

8-వ అభ్యాసము.

1 వారు వచ్చిరని, 2 చదివిరా ? 3 మీరిరేమి ? 4 వచ్చితి మిప్పుడే, 5 తలంచితిమని, 6 చేసితిమెద్ది.

9-వ అభ్యాసము.

1 ఏమంటివి, ఏమియంటివి, 2 మఱేమి, మఱియేమి, 3 వానికి నిట్లనియె, 4 వాని కిట్లనియె, 5 అదెంతపని. అది

యెంతపని, 6 ఏదిమైనను, ఏదైనను, 7 ఏవియిచ్చినను, ఏవిచ్చినను.

## 10-వ అభ్యాసము.

1 ఇది యెవరియిల్లు, ఇదెవరి, 2 మంచియిల్లు, 3 భూమియంతయు, 4 నోటియూట, 5 అరటియాకు, 6 వానియను, 7 అగ్నియారుట, 8 కత్తియిటు, 9 అభిరుచి యెట్లున్న, 10 అమరావతి యాంధ్రుల, 11 దరిద్రుని కాకలియెక్కువ, దరిద్రునికి నాకలి యెక్కువ, 12 చేయియందించుట, 13 మాయునికి యెక్కడ, 14 కవ్వడి యిరుచేతుల, 15 ఎత్తి యెత్తి, 16 చేసియిచ్చెను, 17 ఉండియుంకి, 18 అడిగి యడిగి.

## 11-వ అభ్యాసము.

1 అడిగి యిచ్చెను, 2 వండియిచ్చెను, 3 వెలిచియిట్లంటి, 4 ఆదేవి యిట్లని. 5 చలి కోర్చుకొనుట, చలికి నోర్చుకొనుట, 6 చలిదియన్నము. 7 జాతియెటేగి 8 తెలివియెంత.

## 12-వ అభ్యాసము.

1 సీతమ్మ, 2 రామయ్య, 3 రామప్ప, 4 సోమన్న, 5 చింతాకు, 6 బీరాకు, 7 కుండంత, 8 కడవెడు, 9 బారెడు, 10 చేరెడు, 11 యెంతేసి, 12 తామరాకు, 13 కొండంత.

## 13-వ అభ్యాసము.

1 నీవయిట్లన్న, 2 పడవయడుగున, 3 పిన్నయనంగ, 4 బడియయందు 5 బడలికయెఱుగని, 6 బొమ్మయాడిన, 7

౦చ్చికయగు, 8 మేడయందు, 9 మేఁతమోత 10 చెంపయదరు
l నడయాడు, 12 పతివ్రతయాశయము.

14-వ అభ్యాసము.

1 వాఁడరిగిన, 2 నీ వెందేగితివి, 3 దానికై యిట్టి, గూర్చి యేమందువు, 5 బట్టి యైశ్వరము, 6 భయపడి యూర, పడకయాశించిన, 8 గాకయని, 9 గదా యన్యాయ్యా, ) మిక్కిలియను, 11 మేనంతయు, 12 కొన్ని యలవాట్లు, పలువురట్లు, 14 మిన్నకుండుట, మిన్నకయుండుట, ఊర ండుట, ఊరకయుండుట, 15 ఏలయనగా, 16 ఇంచుక మాపిక, 17 ఏలోకోయని, 18 లేకయుడుగుటయా, 19 అకట ంందేగు, 20 వేవేగ యిటురమ్ము.

15-వ అభ్యాసము.

1 ధర్మాత్ముని నందఱు 2 నన్ను నేకారణమున, నన్నే రణమున, 3 నీ చేతనైన, 4 చే నపకీర్తి, 5 గోటితోనగు, నీకొఱకుంచిన, నీకొఱకు నుంచిన, 7 వలననింత, 8 కంటె న్యాయ్యము, 9 నీలోనున్న 10 నీకెంత, నీకునెంత, 11 చూ చు నూరకుంట,చూచుచూరకుంట, 12 ప్రవర్తించిననెవ్వరు యెంతయు నన్యాయ్యము, 14 నీవలె నిట్లాచరించిన 15 వ్వున నూహించి, 16 దనుక నెవ్వఁడును, 17 మఱియు నిట్లు మె, 18 పిమ్మటనేమి, 19 తరువాతనేమాయెను, 20 కడు సి 21 వెంబడి నరుగుట, 22 మిగుల నన్యాయ్యము, 23 యెడల నింత, 24 క్షేమముగా నున్నాఁడు, 25 భాగుగ ఱుఁగుదును, 26 పైనున్నది. 27 మరల నిట్లు.

## 16-వ అభ్యాసము.

1517

1 మాత్రమున నేమయినది, 2 ఇంచుకంతయు విశ్వాసములేని సేవకునుంచరాదు, 3 మనస్సులోనున్న 4 వానికై యింత, 5 చేయక యూరకుండు, 6 గాకయని, 7 నాతో నేమంటివి, 8 సంపదలెన్ని యున్నను, 9 కడు నన్యాయ్యము, 10 చేసిననేమి, 11 లోభిత్వముచే ననర్థము, 12 ఊరక యన్యాయమునకు నొడిగట్టనేల (యన్యాయమున కొడిగట్టనేల) 13 మిక్కిలి యనురాగము, 14 సుఖముగా నున్నారా, 15 మాపై నింత, 16 బట్టియొనరించుట, 17 జేయలేక యీపని యవలంబించితిని, 18 జూచుచు నూరకుండుట, జూచుచూరకుండుట, 19 వలననానందము, 20 పిమ్మటనెల్ల, 21 వేవేగ యొనరించుట, 22 రానడ్డుపెట్టు, 23 కావున నబద్ధమాడిన, 24 కాఁబట్టి యిట్లనవలసి, 25 నామీఁద ననుగ్రహము.

494.8125
RAM

## 17-వ అభ్యాసము.

1 ఈపనినిజేయు, 2 చేతఁగలవాము, 3 వ్యాసుడిట్లు సెప్పె, 4 లేదివలికినను 5 చేయఁబూనిన 5 దానముసేయుము, 7 నీవలెఁగావించిన వా రితరులు గలరె, 8 నీవువచ్చుటయుం బోవుటయుం దెలియదాయె, 9 నొవ్వఁబలుకరాదు, 10 చుక్కవొడిచినతటిని బయన మైతిమి.

స మా ప్త ము.